







# సుపరిపాలనలో
# తొలి అడుగు

4.1






# సుపరిపాలన

## ఆకాంక్షల నుండి అభివృద్ధి దిశగా

ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే **ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం.** అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

# విషయ సూచిక (Index)

## సంక్షేమం (Welfare)


1 ఆర్థిక భద్రత & పెన్షన్ల పెంపు
2 మహిళా సంక్షేమం & సాధికారత పథకాలు
3 అన్న క్యాంటీన్ల ఏర్పాటు & ఆహార భద్రత
4 రైతులకు ఆర్థిక సహాయం & పెట్టుబడి మద్దతు
5 ప్రజా ఆరోగ్య సంరక్షణ పథకాలు
6 మత్స్యకార సేవలో - జీవితాల్లో విప్లవాత్మక మార్పులు
7 బీసీ సంక్షేమం & ఆర్థిక సహాయ పథకాలు
8 ఎస్సీ, ఎస్టీ సంక్షేమం & అభివృద్ధి కార్యక్రమాలు
9 మైనారిటీ సంక్షేమం & అభివృద్ధి
10 గృహ నిర్మాణం & అందరికీ గృహ వసతి
11 యువతకు ఉపాధి అవకాశాలు & నైపుణ్యాభివృద్ధి
12 టీచర్ల నియామకాలు & విద్యా వ్యవస్థ బలోపేతం
13 పాఠశాల విద్యార్థులకు ఉచిత పథకాలు
14 ఉన్నత విద్యా బకాయిల విడుదల & స్కాలర్‌షిప్‌లు
15 అధ్యాపకుల సంక్షేమం & గౌరవ వేతనాలు
16 పోలీసు నియామకాలు & శాఖాపరమైన సంక్షేమం
17 దేవాదాయ శాఖ అర్చకుల, సిబ్బంది సంక్షేమం
18 సామాజిక భద్రత & అసంఘటిత కార్మికుల సంక్షేమం


## అభివృద్ధి (Development)


19 పారిశ్రామిక వృద్ధి, నూతన పెట్టుబడుల ఆకర్షణ
20 పోలవరం ప్రాజెక్టు పూర్తి, జల వనరుల సద్వినియోగం
21 నిరంతర విద్యుత్ సరఫరా & పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు
22 అమరావతి రాజధాని సమగ్రాభివృద్ధి
23 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (MSME) ప్రోత్సాహం
24 కొప్పర్తి పారిశ్రామిక పార్కు: రాయలసీమ ప్రగతికి నూతన ప్రస్థానం!
25 రహదారుల విస్తరణ, అభివృద్ధి
26 రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, విమానాశ్రయాలు & ఓడరేవుల అభివృద్ధి
27 ఆరోగ్య రంగ మౌలిక వసతుల బలోపేతం
28 విద్యా రంగ మౌలిక సదుపాయాల ఆధునీకరణ
29 వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి ప్యాకేజీలు
30 విభజన హామీలు & కేంద్ర బకాయిల సాధన
31 ఐటీ, డిజిటల్ మౌలిక వసతుల పెంపు
32 విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు & స్టీల్ ప్లాంట్ పరిరక్షణ
33 గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన
34 పట్టణాభివృద్ధి & స్మార్ట్ సిటీల నిర్మాణం
35 సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ
36 పర్యాటక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాల అభివృద్ధి
37 క్రీడా రంగ అభివృద్ధి & క్రీడా మౌలిక వసతులు


## పరిపాలన (Governance)


38 భూమి హక్కుల భద్రత & రెవెన్యూ సంస్కరణలు
39 మద్యం విధానం, నియంత్రణ & దశలవారీ నిషేధం
40 మాదకద్రవ్యాల నివారణ & సమగ్ర నియంత్రణ
41 వాట్సాప్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం
42 శాంతిభద్రతల పరిరక్షణ & సామాజిక సుస్థిరత
43 ఆర్థిక పారదర్శకత & అవినీతి రహిత పాలన
44 స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం
45 పాఠశాల విద్యలో సంస్కరణలు & ప్రమాణాల పెంపు
46 ఉన్నత విద్యలో నాణ్యత, నైపుణ్యాభివృద్ధి
47 ప్రజా పాలనలో పౌర సేవలు సులభతరం
48 పోలీసు వ్యవస్థ ఆధునీకరణ & బలోపేతం
49 విపత్తు నిర్వహణ సామర్థ్యం పెంపు
50 వ్యవసాయ రంగ సంస్కరణలు & ఆధునీకరణ
51 సంక్షేమ పథకాల అమలులో జవాబుదారీతనం
52 ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆధునిక సాంకేతిక వినియోగం
53 దేవదాయ శాఖలో సంస్కరణలు
54 తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సమర్థ పాలన
55 ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం & పదవీ విరమణ ప్రయోజనాలు
56 ఆరోగ్య సేవల్లో పర్యవేక్షణ & నాణ్యత హామీ
57 ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బలోపేతం



# సంక్షేమం

1

# ఎన్టీఆర్ భరోసా

## సామాజిక పెన్షన్ పథకం

సామాజిక భద్రత పింఛన్ల పథకంలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రం కూడా ఇవ్వనంత మొత్తాన్ని పెన్షనుగా అందజేస్తోంది. ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేసేలా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా 'పేదల సేవలో' అనే కార్యక్రమం కింద ప్రతినెలా క్షేత్రస్థాయి పర్యటలకు వెళుతూ పెన్షన్ పంపిణీలో భాగస్వామ్యులవుతున్నారు. సమాజంలో ఏ ఆసరా లేని వారు కూడా గౌరవంగా, ధీమాగా బతకాలనే సదుద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే సామాజిక భద్రత పెన్షన్లను భారీగా పెంచుతూ తొలి సంతకం చేశారు. రూ.3 వేలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి రూ.4 వేలు చేశారు. ప్రతి ఇంటా పెద్ద కొడుకుగా తనపై నమ్మకం ఉంచిన పేదలు, బడుగు, బలహీన వర్గాలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు.

2025 జూన్ 12న ఒక్క రోజే కొత్తగా 71,340 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు.



**62,95,524**

రాష్ట్రంలో మొత్తం పెన్షన్లు

| 31,69,461 వృద్ధులు | 15,93,553 వితంతువులు | 7,77,542 వికలాంగులు |
|---|---|---|

చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చర్మకారులు, ట్రాన్స్ జెండర్, సైనిక సంక్షేమం, అభయ హస్తం, తలసేమియా, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు

**₹32,520 కోట్లు**

ఎన్టీఆర్ భరోసా పథకం కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న మొత్తం



**₹4,000**

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు

**₹6,000**

దివ్యాంగులు

**₹15,000**

పూర్తి వికలాంగులు

# మహిళా సంక్షేమం & సాధికారత పథకాలు

**తల్లికి వందనం**

— ప్రతి బిడ్డను చదివిద్దాం —

రాష్ట్రంలో ప్రతి బిడ్డా చదువుకోవాలనే ఆశయంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 'తల్లికివందనం' పథకం కింద రూ.15 వేల చొప్పున ఆర్థిక సహకారం అందజేస్తున్నారు. అందరికీ విద్య అనే లక్ష్యంతో **ఈ కార్యక్రమాన్ని జూన్ 12న లాంఛనంగా ప్రారంభించారు.** ప్రతి ఏటా విద్య సంవత్సరం ఆరంభంలోనే విద్యార్థుల తల్లుల అకౌంటుకు నేరుగా డబ్బు జమ చేయనున్నారు. 'తల్లికి వందనం' కింద **ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు చొప్పున అందజేయడం** ద్వారా పిల్లల చదువుకు అయ్యే భారాన్ని తల్లిదండ్రులపై తగ్గించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పనిచేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి గౌరవ నారా లోకేశ్ గారి ప్రత్యేక చొరవతో 'తల్లికి వందనం' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

**67,27,164**
తల్లికి వందనం లబ్ధిదారుల సంఖ్య
(2025-26)

**రూ.15,000**
ప్రతి విద్యార్థికి
అందజేస్తున్న సాయం

**రూ.10,091 కోట్లు**
పథకం అమలుకు
ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు అందరూ అర్హులే

# దీపం 2.0

## అక్కచెల్లెమ్మలకు అండగా చంద్రన్న

కట్టెల పొయ్యిల కష్టాల నుంచి ఆడపడుచులను ఆదుకోవాలనే సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గతంలో దీపం పథకాన్ని ప్రవేశ పెట్టారు. కట్టెల పొగతో కన్నీరు పెట్టుకున్న మహిళలను అన్నగా ఆదుకున్నారు. అప్పుడు ప్రతి ఇంటా గ్యాస్ కనెక్షన్ వచ్చి మహిళల వంటింటి కష్టాలను కడతేర్చారు. అయితే పెరిగిన ధరలతో గ్యాస్ కొనుగోలు చేయడం భారంగా మారడంతో ఇప్పుడు దీపం 2.0 పథకానికి రూపకల్పన చేశారు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. వంటింటి బడ్జెట్ ను కొద్దిమేర అయినా తగ్గించాలనే భావనతో **ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను** సరఫరా చేస్తామని రాష్ట్ర మహిళలకు హామీ ఇచ్చారు. **ప్రతి నాలుగు నెలలకు ఒకసారి** అర్హులైన గ్యాస్ వినియోగదారులకు ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేస్తున్నారు. డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల అకౌంట్లలో నిధులు జమ చేస్తున్నారు.

**₹2684 కోట్లు**
దీపం 2.0 పథకం కోసం
ప్రభుత్వం వెచ్చిస్తున్న మొత్తం

**1.83 కోట్లు**
(జూన్ 6, 2025 వరకు)
పంపిణీ చేయబడిన మొత్తం సిలిండర్లు

**₹1133 కోట్లు**
(జూన్ 6, 2025 వరకు)
జమ చేయబడిన మొత్తం సబ్సిడీ



# ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

సమాజ ప్రగతికి మహిళల ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని నమ్ముతూ అక్కచెల్లెమ్మలకు అభయహస్తం అందిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని తీసుకువచ్చారు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు. సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన ఉచిత బస్సు ప్రయాణంపై సమగ్రంగా అధ్యయనం చేసి 2025 ఆగస్టు 15 నుంచి అమలులోకి తీసుకువస్తున్నారు. ఉచిత బస్సు పథకం వల్ల మహిళలకు ఎంతో మేలు జరగనుంది. సోదరీమణుల ప్రయాణ ఖర్చులు తగ్గడంతోపాటు వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మహిళా శక్తిని సమర్థంగా వాడుకుని మంచి ఫలితాలు సాధించవచ్చనని ప్రభుత్వం ఆశిస్తోంది. పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే ఉచిత ప్రయాణ పథకం ముఖ్య ఉద్దేశం కూడా..

అమలు కానున్న తేదీ

**2025 ఆగస్టు 15**

లబ్ధి పొందనున్న మహిళల సంఖ్య

**ప్రతి రోజూ 25 లక్షలు (సుమారుగా అంచనా)**



# మహిళలకు స్వయం ఉపాధి

## ఉచితంగా లక్ష కుట్టు మిషన్ల పంపిణీ

**బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని నిర్ణయించి, 2025 మార్చి 8న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మహిళకు పెద్దన్నగా నిలవడమే కాకుండా, ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.**

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి దిశానిర్దేశంతో రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాల పరిధిలో 60 నియోజకవర్గాల్లో ఈ శిక్షణ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైంది.

ప్రతి శిక్షణ కేంద్రంలో 3,000 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించి, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం లక్ష కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**శిక్షణ సమయంలో కనీసం 70 శాతం హాజరు తప్పనిసరి**

**అర్హత వయసు 20 నుంచి 40 ఏళ్లు**

**ఆర్థిక పరిమితి: గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం ₹1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో ₹2 లక్షలు మించరాదు**



# అంగన్‌వాడీ కార్యకర్తలకు తొలిసారి గ్రాట్యుటీ

అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2014లో అధికారంలోకి వచ్చిన సమయంలో రూ.4,500 ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాన్ని రూ.10,500కి పెంచారు. ఇప్పుడు రూ.11,500 వేతనంగా చెల్లిస్తున్నారు. ఇలా మహిళా వికాసం, శిశుసంరక్షణకు అంగన్‌వాడీల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చర్యలు తీసుకుంటున్నారు.

1 రాష్ట్రంలో మొత్తం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంఖ్య : 97,285
2 55,188 మంది అంగన్‌వాడీ వర్కర్ల గౌరవ వేతనం రూ.11,500 కు పెంపు
3 అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1.5 లక్షలు, హెల్పర్లకు రూ.40 వేల గ్రాట్యుటీ
4 ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు
5 180 రోజుల వేతనంతో కూడిన సెలవు, 20 వార్షిక సెలవులు
6 విధి నిర్వహణలో మరణించే కార్యకర్తలు, హెల్పర్లకు రూ.2 లక్షల బీమా
7 అర్హులైన అంగన్‌వాడీ వర్కర్ల నుండి 100% కోటాతో సూపర్‌వైజర్ గ్రేడ్-II పోస్టుల భర్తీ



# మహిళల కోసం గత ఏడాది చేపట్టిన కార్యక్రమాలు



- మహిళా శిశు సంక్షేమానికి బడ్జెట్ లో రూ.4285 కోట్ల కేటాయింపులు
- డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- ఎస్సీ మహిళలకు రాయితీ రుణాలు. రూ. లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు
- ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకం పునరుద్ధరణ
- గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ.3 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు. రూ.10 లక్షల వరకు వడ్డీ రాయితీ
- డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు స్ఫూర్తి పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో 5 కోట్ల వరకు ఋణం. తొలి విడతగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో అమలు
- డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు
- రూ. 55 కోట్లతో 129 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు
- డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ మహిళలకు రూ. 50 వేల రాయితీతో రుణాలు మూడేళ్లలో రూ.500 కోట్లు లక్ష్యం
- బాలామృతం తయారీ యూనిట్ కోసం గన్నవరం, కొండపావులూరులో స్థలం కేటాయింపు.



3

# అన్న క్యాంటీన్ల ఏర్పాటు & ఆహార భద్రత

## పేదల ఆకలి తీర్చే మహా సంకల్పం 'అన్నా క్యాంటీన్'

అన్నార్తుల ఆకలి తీర్చడమే మహాదావకాశంగా భావించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా పేదలకు తక్కువ ధరకు శుభ్రమైన ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడమే గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం. కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలనే లక్ష్యంతో అన్నా క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకున్నారు. మూడు పూటలా రూ.5 కే రుచికరమైన ఆహారాన్ని అందజేస్తున్నారు. పట్టణాల్లో నివసించే నిరుద్యోగ యువత, దినసరి కూలీలు, వలస కార్మికులు, ఆటో డ్రైవర్లు అన్నా క్యాంటీన్లను సద్వినియోగం చేసుకుంటున్నారు. ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు పేదల ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఇప్పటికి 4 కోట్ల భోజనాలు పెట్టాం

**204**
రాష్ట్రంలో మొత్తం అన్నా క్యాంటీన్లు

**61**
కొత్తగా ప్రారంభించనున్నవి

**21**
నిత్యాన్నదానం అమలు అవుతున్న ఆలయాలు

**₹ 73 కోట్లు**
రూ.5 భోజనానికి ప్రభుత్వం చేస్తున్న ఖర్చు

**2.25 లక్షలు**
రోజుకి సగటున భోజనం చేస్తున్న వారు






4

# అన్నదాత సుఖీభవ

దేశానికి ఆహారం పెట్టే అన్నదాతను గౌరవించుకోవడం మన కనీస ధర్మం. సమాజానికి వెన్నుముకగా నిలిచే రైతన్నకు వెన్నుదన్నుగా నిలవాలన్నది మన చంద్రన్న ఆశయం. అందుకే రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సోదరుడికి ఖరీఫ్, రబీ సీజన్లలో ఆర్థికంగా అండదండగా నిలవాలని 'అన్నదాత సుఖీభవ' పథకానికి శ్రీకారం చుట్టారు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలుకు అదనంగా రూ.14 వేలు కలిపి ఇస్తున్న ప్రభుత్వం ఏటా మూడు విడతలుగా రైతుకు నగదు సాయం చేయాలని నిర్ణయించింది. అన్నదాతా సుఖీభవ పథకం ఒక్కటే కాకుండా రైతన్న సంక్షేమానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. రైతుల అకౌంట్లకే నేరుగా డబ్బులు జమ కానున్నాయి.

**₹20,000**
అన్నదాతా సుఖీభవ పథకం కింద చేసే ఆర్థిక సాయం

**₹14,000**
అన్నదాతా సుఖీభవ పథకంలో రాష్ట్రం వాటా

**₹6,000**
పీఎం కిసాన్ పథకం మొత్తం

**₹7,000**
తొలివిడతలో రైతుకు అందబోయే మొత్తం



# రైతన్న ముంగిటకు ఆధునిక వ్యవసాయం

రాష్ట్రంలోని సన్న చిన్నకారు రైతులు అంతా ఆధునిక వ్యవసాయంతో ఆర్థికంగా లాభపడాలనేది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సంకల్పం. నీటిని పొదుపుగా వాడుకుంటూ ప్రతికూల పరిస్థితుల్లోనూ అధిక దిగుబడులు వచ్చేలా.. సన్న, చిన్నకారు రైతులకు చేదోడు వాదోడుగా నిలవాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. సూక్ష్మ, బిందు సేద్యం ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతుపై ఎలాంటి భారం లేకుండా ఆధునిక పరికరాలను సబ్సిడీపై అందజేస్తోంది. రాయలసీమ, ప్రకాశం జిల్లాల మధ్యస్థ రైతులు, ఐటీడీఏ పరిధిలో 5-10 ఎకరాల ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీపై పరికరాలను అందజేయనుంది ప్రభుత్వం. అదేవిధంగా కోస్తాంధ్ర జిల్లాల్లో 5-10 ఎకరాల మధ్యస్థ రైతులకు 70 శాతం, పెద్ద రైతులకు 50 శాతం సబ్సిడీకి డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు,స్పింక్లర్లపై అన్ని కేటగిరీల రైతులకు 50 శాతం సబ్సిడీ అందనుంది.

## ఆధునిక వ్యవసాయానికి ప్రోత్సాహం

- **బిందు, తుంపర సేద్యానికి 90%** రాయితీపై పరికరాలు
- ఎస్సీ, ఎస్టీలకు **100 శాతం** సబ్సిడీ
- బీసీలు, పేద, చిన్న, సన్నకార **రైతులకు 90 శాతం సబ్సిడీ**
- **5 ఎకరాల లోపల** భూమి ఉన్న రైతులకు **రూ.2.18 లక్షల సబ్సిడీ**






# ధాన్యం కొనుగోళ్లలో ఆల్ టైం రికార్డు

అన్నదాత ఆనందమే పరమావధిగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం నడుస్తోంది. అధికార పగ్గాలు చేపట్టిన తొలి ఏడాదిలోనే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టి సరికొత్త మైలురాయిని స్థాపించింది. అంతేకాకుండా రైతు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే వారి అకౌంట్లలో డబ్బులు జమ చేసింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత పారదర్శకంగా జరిగిన కొనుగోళ్లతో ప్రతి రైతు ఇల్లు ఆనందాల హరివిల్లుగా మారింది.

**గత ప్రభుత్వంలో బకాయి పెట్టిన ధాన్యం డబ్బు రూ.1,674 కోట్లు విడుదల. 85 వేల మంది రైతులకు లబ్ధి**

**55,57,525 మెట్రిక్ టన్నులు**
తొలి ఏడాది సేకరించిన ధాన్యం

**13,584 కోట్లు**
ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చెల్లించిన మొత్తం



ఏడాదిలో నిర్మించిన గోకులాలు
**22,500**

గోకులం నిర్మాణానికి ప్రభుత్వ రాయితీ
**90 శాతం**

రెండు గోవుల యూనిట్ విలువ
**రూ.1.15 లక్షలు**

నాలుగు గోవుల యూనిట్ విలువ
**రూ.1.85 లక్షలు**

ఆరు గోవుల యూనిట్ విలువ
**రూ.2.30 లక్షలు**



# గోసేవలో కూటమి ప్రభుత్వం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించేది పాడి పరిశ్రమ. చిన్న రైతులు, గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని పేదలకు ఆదాయ వనరుల సమకూర్చే పాడి పరిశ్రమను ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి పర్యవేక్షణలోని గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ఏడాది కాలంలోనే 22,500 గోకులాలను నిర్మించడం జరిగింది. పాడి పశువులకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నులా నిలిచేలా నిర్ణయాలు తీసుకుంటోంది.

కొబ్బరి, పొగాకు మామిడి, మిర్చి తదితర పంటల రైతులను మార్కెట్ మోసాల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ నూతన ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ (2024-29)ని ప్రకటించింది. హార్టికల్చర్‌లో రాయలసీమను దేశంలోనే 1 లేదా 2వ ర్యాంకులో నిలిపేందుకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఈ ప్రభుత్వ కృషితో 2024-25లో, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 11.15% అద్భుత వృద్ధిని సాధించింది.

## రైతుల కోసం గత ఏడాది చేపట్టిన కార్యక్రమాలు

1 రాజధాని రైతులకు కౌలు చెల్లించేందుకు రూ.400 కోట్లు విడుదల
2 18.15 లక్షల రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్ మరియు ఆక్వారైతులకు యూనిట్ రూ.1.50కు విద్యుత్ ఇవ్వడానికి రూ.12,773.25 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం.
3 కూటమి ప్రభుత్వం 2024-25 లో 'సాయిల్ హెల్త్, ఫెర్టిలీటీ' పథకం కింద రూ.13.09 కోట్ల వ్యయం, 4 లక్షల 30 వేల భూసార పరీక్షల నిర్వహణ.
4 వరదల్లో పంట నష్టం ఎకరాకు రూ.2 వేల నుండి రూ.10 వేలకు పెంపు
5 కౌలు రైతులకు కోఆపరేటివ్ బ్యాంకు రుణాలు
6 రైతులకు 80% రాయితీతో విత్తనాలు పంపిణీ.. రూ.65 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం
7 జులైలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ విడుదల
8 రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు
9 కౌలు రైతుకూ గుర్తింపు కార్డు, తద్వారా ఇతర సేవలు, సంక్షేమ పథకాలు అర్హత
10 రూ.33 కోట్ల రవాణా బకాయిల విడుదల
11 ఈ-పంట ద్వారా 21 జిల్లాల్లో పంట నష్టపోయిన 1.90 లక్షల మంది రైతులకు రూ.284.56 కోట్లు జమ.
12 బుడమేరు బాధిత రైతులకు 20 రోజుల్లోనే రూ.320 కోట్లు జమ
13 ఆయిల్ పామ్ కు ఇచ్చే రాయితీని రూ.12 వేల నుంచి రూ.29 వేలకు పెంపు
14 కౌలు రైతులకు రూ.3,876 కోట్ల పంట రుణాలు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం.
15 రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు
16 రూ.56.25 కోట్లతో ఉపాధి హమీ పథకం ద్వారా వేసవిలో పశువులు తాగునీటి సమస్య తలెత్తకుండా 15వేల నీటి తొట్టెల నిర్మాణం.

5

# ప్రజా ఆరోగ్య సంరక్షణ పథకాలు

ప్రపంచ స్థాయి వైద్య సేవలు, డిజిటల్ ఆరోగ్య సంరక్షణ!
ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, అందుబాటు ధరలో ఆరోగ్య సేవలే లక్ష్యం! ఆంధ్రప్రదేశ్ తన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను గణనీయంగా మార్చడానికి, నాణ్యత మరియు సాంకేతిక అనుసంధానాన్ని మెరుగుపరచడానికి ప్రతిష్ఠాత్మక ప్రణాళికలతో ముందుకు సాగుతోంది.







## ప్రధాన కార్యక్రమాలు, పురోగతిలో భారీగా నిధుల కేటాయింపు

**ఆసుపత్రులు, సౌకర్యాల అప్‌గ్రేడేషన్:** భారీ నిధుల కేటాయింపు: 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ. 19,264.93 కోట్లు

**సెకండరీ హెల్త్ ఆసుపత్రులు:** వీటి అప్‌గ్రేడేషన్ కోసం రూ. 251 కోట్లు కేటాయించారు.

**సామాజిక ఆరోగ్య కేంద్రాలు (CHCs), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs) ఉప కేంద్రాలు:** గ్రామస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి రూ. 233.45 కోట్లు కేటాయించారు.

**క్రిటికల్ కేర్ బ్లాక్‌లు (CCBs):** 10 కొత్త క్రిటికల్ కేర్ బ్లాక్‌లకు ఆమోదం లభించింది. 2025 జూన్ చివరి నాటికి ఐదు CCBలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళిక.

* * *



## డయాగ్నస్టిక్ మౌలిక సదుపాయాలు:

- 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లకు (IPHLs) ఆమోదం.
- అందుబాటులోకి విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో సిటీ డయాగ్నస్టిక్ సెంటర్లు (CDCS)
- 3,200 పైగా డయాగ్నస్టిక్ యంత్రాలు సేకరించబడ్డాయి.
- 104 మొబైల్ యూనిట్ల ద్వారా ఇంటి వద్దకే డయాగ్నస్టిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.
- కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది.



### ఆరోగ్య బీమా, సేవలు

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజలందరికీ రూ. 25 లక్షల ఆరోగ్య బీమా పథకం ప్రారంభం

నెట్‌వర్క్ ఆసుపత్రులలో 3,257 వైద్య ప్రక్రియలకు క్యాష్‌లెస్ చికిత్స

చికిత్సలకు ముందస్తు అనుమతి సమయం 24 గంటల నుండి 6 గంటలకు తగ్గింపు

వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ అధికారుల నియామకాలకు కార్యాచరణ ప్రణాళిక

# నివారణాత్మక సంరక్షణ, ప్రజారోగ్య కార్యక్రమాలు

- **NCD 3.0 (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్)** క్యాంపెయిన్ కింద **2.71 కోట్ల** మందికి (వయోజన జనాభాలో 66%) క్యాన్సర్, ఇతర వ్యాధుల స్క్రీనింగ్

- **STEMI (ST-ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్షన్)** కార్యక్రమం గుండెపోటును నివారించి **2,650** మంది ప్రాణాలకు రక్షణ



## గేట్స్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం (MoU)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (GoAP), బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ మార్చి 2025 లో న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, బిల్ గేట్స్ సమక్షంలో అధికారికంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

**లక్ష్యం:** ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో, విస్తరించదగిన పరిష్కారాలను ఏకీకృతం చేయడం ద్వారా ప్రజా సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడం.

## ఆరోగ్య సంరక్షణపై దృష్టి

- AI-ఆధారిత ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత.
- మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిర్వహణ కోసం AI-ఆధారిత ఆరోగ్య డేటా వ్యవస్థలు.
- రిమోట్ పేషెంట్ కేర్ మరియు రోగ నిర్ధారణను మెరుగుపరచడానికి టెలిమెడిసిన్ సేవలు.
- వ్యాధి పోకడలను ముందుగానే గుర్తించడానికి, క్రియాశీల చర్యలు తీసుకోవడానికి AI-ఆధారిత ప్రిడిక్టివ్ హెల్త్ అనలిటిక్స్.
- మెడికల్ ఇన్ఫర్మేషన్ రోబో అసిస్టెంట్ (MIRA) వంటి AI-ఆధారిత సాధనాలు వైద్య నిపుణులపై భారాన్ని తగ్గించి, రోగులతో సంభాషించడానికి, ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి సహాయపడతాయి.



**దీర్ఘకాలిక లక్ష్యం : ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమని భావిస్తున్నారు, రాష్ట్రానికి మించిన విస్తృత ప్రభావాన్ని సృష్టించేలా నమూనాలను రూపొందించాలని లక్ష్యం.**

# ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ వైపు!







- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు 544 ఏఎన్ఎం ఉద్యోగుల నియామకం
- 18 ఏళ్ళు పై బడిన వారందరికీ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు
- మళ్ళీ మహాప్రస్థానం అంబులెన్స్ లు
- డోలీ మోతలు కనిపించకుండా, ఫీడర్ అంబులెన్స్ ల పునరుద్ధరణ
- మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగం అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నవారి జీతాల బకాయిల విడుదల

6

# మత్స్యకారుల సేవలో

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మత్స్యకారుల దశ మారింది, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. జాలరులు ప్రాణాలు పణంగా పెట్టి సముద్రంలో వేటకు వెళ్లడం, వారు తిరిగొచ్చేదాకా ఆడబిడ్డలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎదురుచూడటం స్వయంగా చూసి, వారిని ఆదుకోవాలనే తపనతో ఎన్నికల వేళ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వేట విరామ సమయంలో అందించే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు రెట్టింపు చేసింది. ఈ విజయాలన్నీ ప్రజల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వ నిబద్ధతకు మరియు మత్స్యకార సోదరుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్న సంకల్పానికి నిదర్శనం.

**20,000**
వేట విరామ సాయం

**₹ 259 కోట్లు**
బదిలీ చేసిన మొత్తం

**1,29,178**
మొత్తం లబ్ధిదారులు

- పింఛన్ అందుకుంటున్న **68,000**
- లీటర్ డీజిల్‌పై **₹9 రాయితీ**
- మత్స్యకారుల పిల్లల కోసం **6 రెసిడెన్షియల్ పాఠశాలలు** ఏర్పాటు
- వేటలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు **₹10 లక్షల పరిహారం**



7

# బీసీ సంక్షేమం & ఆర్థిక సహాయ పథకాలు

## బీసీ బంధు.. మన చంద్రబాబు

రాష్ట్రంలో అత్యధిక జనాభాగా ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని నిర్ణయించారు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. తొలి ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖకు రూ.47,456 కోట్లు కేటాయించారు. బీసీ వర్గాల సొంత ఇంటి నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు ఆర్థిక సాయం చేయడంతోపాటు నాయీ బ్రాహ్మణులు, రజకులు, కమ్మరి, కుమ్మరి, పద్మశాలి, చేనేత, గీత కులాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## బీసీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యం:

- బీసీ సంక్షేమానికి **రూ.47,456 కోట్లు**
- ఆదరణ పథకం కింద **ఉచితంగా ఆధునిక పనిముట్లు**
- నిరుద్యోగ యువతకు 50 శాతం **రాయితీపై రుణాలు**
- బీసీల **గృహ నిర్మాణానికి** అదనంగా **రూ.50 వేలు**



## చేనేతకు చంద్రన్న సాయం



చేనేత కార్మికులకు అండదండగా నిలుస్తూ తొలి ఏడాది పాలనలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. నేతన్నలను కష్టాల సుడి గుండం నుంచి గట్టెక్కించి మెరుగైన జీవితం ప్రసాదించేలా పవర్ లూములు, హ్యాండ్ లూములకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించింది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి ప్రభుత్వం. అంతేకాకుండా ఉచిత బీమా, 5శాతం జీఎస్టీ రీయింబర్స్మెంటు, 10 చేనేత క్లస్టర్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది మన రాష్ట్ర ప్రభుత్వం.

## చేనేత జయకేతనం:



- **5 శాతం** జీఎస్టీ రీయింబర్స్మెంట్
- 50 ఏళ్లకే చేనేత కార్మికులకు **రూ.4 వేల పెన్షన్**
- పవర్ లూములకు **500 యూనిట్ల ఉచిత విద్యుత్**
- **హ్యాండ్ లూములకు** 200 యూనిట్ల ఉచిత విద్యుత్

## ప్రత్యేక కార్పొరేషన్ తో 'స్వర్ణ' కాంతులు

ఎన్నికల ముందు గౌరవ రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేశ్ గారు ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం రాష్ట్ర స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో గోల్డ్ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. స్వర్ణకారుల దశాబ్దాల కలను నిజం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆనందం వ్యక్తమవుతోంది.



# కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాలు - కుల వృత్తులకు ప్రోత్సాహం

కుల వృత్తిని నమ్ముకున్న ఏ కుటుంబం ఇబ్బంది పడకూడాదనే సదుద్దేశంతో కల్లు గీత కార్మకులకు మద్యం దుకాణాలు కేటాయిస్తూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయం ఆయా వర్గాల్లో ఆనందం నింపుతోంది. సమాజంలో ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతోంది. రాష్ట్రంలో మొత్తం మద్యం దుకాణాల్లో 10 శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శెగిడి, గౌండ్ల, గామల్ల, సొండి కులస్థులకు మేలు జరిగింది.



కల్లుగీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలు : **340**

**లబ్ధి పొందిన కులాలు :** శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శెగిడి, గౌండ్ల, గామల్ల, సొండి కులాలు

## నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలుకు పెంపు



రాష్ట్రంలోని ప్రధానమైన 44 దేవాలయాల్లో క్షురకులుగా పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల వేతనాలును పెంచుతూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ ఏడాది ఏప్రిల్ వరకు రూ.20 వేలు ఉన్న వేతనాన్ని రూ.25 వేలుకు పెంచారు. ఈ నిర్ణయంతో 6ఏ దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రహ్మణులుకు మేలు జరగనుంది. అదేవిధంగా దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ కచ్చితంగా ఆ వర్గం నుంచి ఓ సభ్యుడిని నియమించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిర్ణయం తీసుకున్నారు.

# బీసీల కోసం గత ఏడాది చేపట్టిన కార్యక్రమాలు:




- బీసీ కార్పొరేషన్ల ద్వారా **రుణాలు మంజూరు**
- బీసీల **స్వయం ఉపాధికి రూ.1,977 కోట్లు** కేటాయింపు.
- బీసీలకు **80 శాతం సబ్సిడీపై** సోలార్ ప్యానల్స్
- బీసీలకు 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ కు రూ.98,000 సబ్సిడీ
- **జిల్లాకో బీసీ భవన్** ఏర్పాటుకు శ్రీకారం – చిత్తూరు, శ్రీకాకుళంలో పూర్తి
- **జ్యోతిరావు పూలే** జయంతి **సందర్భంగా ఆదరణ-3** పథకం అమలు
- **గీత కార్మికులకు 335 మద్యం షాపులు** కేటాయింపు
- నాయీ బ్రాహ్మణులకు **కనీస వేతనం రూ.25 వేలకు పెంపు**
- **తెల్ల రేషన్ కార్డుదారులకు** రూ.67లకే కేజీ కందిపప్పు, రూ.17లకే అరకేజీ పంచదార



8

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమం & అభివృద్ధి కార్యక్రమాలు

ఎస్సీ సంక్షేమానికి **రూ.20,281 కోట్లు కేటాయింపు** ఎస్సీ సామాజిక వర్గాల్లో అసమానతలు లేకుండా ఆయా వర్గాల్లో మరింత వెనుకబడిన వారికి న్యాయం చేసేందుకు ఎస్సీ వర్గీకరణ చేపట్టారు గౌరవ ముఖ్యమంత్రి **నారా చంద్రబాబు నాయుడు గారు.** 1997లోనే మాదిగల ఉద్యమాన్ని ఆదరించి ఎస్సీ వర్గీకరణకు మొట్టమొదట మద్దతు ఇచ్చిన నాయకుడిగా మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిలిచిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఎస్సీ సంక్షేమానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. అంబేద్కర్ **విదేశీ విద్య పథకం పునరుద్ధరణతోపాటు ఎస్సీ గృహ నిర్మాణానికి అదనపు సాయం, ఉచితంగా సోలార్ విద్యుత్, కరెంటు** బిల్లులలో రాయితీ, స్వయం ఉపాధి పథకాలను పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.





## ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు కేటాయింపు

ఎన్నడూ లేనివిధంగా ఎస్టీ సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.8,159 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది. ఎస్టీ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేలా స్వయం ఉపాధి పథకాలకు రూపకల్పనతోపాటు సొంత ఇళ్ల నిర్మాణానికి రూ. లక్ష అదనపు సహాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పెన్షన్ వంటి పథకాలను అమలు చేస్తున్నారు.

- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్టీ కేటగిరీకి చెందిన మహిళా ప్రొఫెసర్ శ్రీ సత్తుపాటి ప్రసన్నశ్రీకి ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ చాన్సలరుగా అవకాశం

# సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వ రాయితీ

ఇంటింటా సౌర వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనకాలంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. రూ.వందలు, వేల రూపాయలు విద్యుత్ బిల్లులు కట్టే పనిలేకుండా, ప్రజలు తమ ఇళ్లు, పొలాల వద్దే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విప్లవాత్మక విధానాలను తీసుకువచ్చారు. 2027 మార్చి నాటికి 20 లక్షల ఇళ్లపై సౌరవిద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు లక్ష్యం నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ బిజిలీ మఫ్త్ యోజన పథకానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించింది

1. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేంద్రం రాయితీ రూ. 60 వేలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ సాయం రూ.50 వేలు
2. బీసీలకు కేంద్రం ఇచ్చే రాయితీకి అదనంగా రూ.20 వేలు సాయం
3. గరిష్ఠంగా 3 కిలోవాట్ల వరకు ప్రభుత్వ రాయితీ



## ఎస్సీ, ఎస్టీల కోసం గత ఏడాది చేపట్టిన కార్యక్రమాలు:



- **గిరిజన రైతులకు చెందిన 4.15 లక్షల** ఎకరాల ఆర్ఓఆర్ఎఫ్ భూములకు ఫార్మర్ రిజిస్ట్రీలో చోటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం .
- **ఎస్సీ కాంపోనెంట్ :** రూ.18,497కోట్లు
- **ఎస్టీ కాంపోనెంట్ :** రూ.7,557కోట్లు
- **అంబేద్కర్ విదేశీవిద్యా నిధి** పథకం అమలు.
- **ఆర్.టి.ఎఫ్, ఎం.టి.ఎఫ్** పథకాలు
- **గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు**, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, గిరిజన వర్గాల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ.
- **గిరిజన గ్రామాలకు సుజలాలు** అందించేలా శ్రీకారం.
- **ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్య**, సామాజిక భద్రతకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ వేతనాలు అందిస్తున్నాం.
- **ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి** యూనిట్లు అందించి వారిని స్వయం అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు

# మైనారిటీ సంక్షేమం & అభివృద్ధి

## నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు, హజ్ యాత్రకు రూ.లక్ష

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన నూర్‌బాషాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం మైనార్టీల్లో అత్యంత వెనుకబడిన వర్గం నూర్ బాషాల సంక్షేమానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. అదేవిధంగా హజ్ యాత్ర ఆర్థిక సహాయాన్ని రూ.లక్ష వరకు పెంచడం జరిగింది. ఇమామ్‌లు గౌరవ వేతనం రూ.10 వేలు, మౌజన్ గౌరవ వేతనం రూ.5వేలు పెంపు.



## ముస్లిం మైనార్టీ సంక్షేమానికి భరోసా

1 రూ.100 కోట్లతో నూర్ బాషా కార్పొరేషన్
2 20 లక్షల నూర్ బాషా వర్గానికి మేలు
3 గుంటూరులో మైనార్టీ భవన్ నిర్మాణం
4 హజ్ యాత్రకు వెళ్లే మైనార్టీలకు రూ. లక్ష సాయం
5 మైనార్టీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ కోసం 19 కేంద్రాల ఏర్పాటు
6 2024 – 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ బడ్జెట్ లో మైనార్టీ సంక్షేమానికి రూ.4,376 కోట్లు నిధులు కేటాయించిన ప్రభుత్వం
7 మైనార్టీ సబ్ ప్లాన్ కు రూ.2,512 కోట్లు కేటాయింపులు
8 ఉర్దూ అకాడమికి రూ.10.80 కోట్లు విడుదల
9 హజ్ యాత్రికులకు రూ.14 కోట్లు కేటాయింపు
10 ముస్లిం మైనార్టీ స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.173.57 కోట్లు కేటాయింపు

10

# గృహ నిర్మాణం & అందరికీ గృహ వసతి

రాష్ట్రంలో బలహీన వర్గాల గృహ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మార్గనిర్దేశనంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నెరవేర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పీఎంఏవై పథకం కింద ఈ ఏడాది మార్చి నాటికి 5 లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి ఆర్థిక సాయం చేయడంతోపాటు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం గృహ నిర్మాణానికి కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

1. అస్తవ్యస్తంగా మారిన పేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
2. ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు, ఆదివాసీలకు రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం అదనంగా ఇవ్వనుంది.
3. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తున్నా
4. పేదల గృహనిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లింపు
5. స్థలం ఉండి ఇళ్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వం చేయూత. దరఖాస్తుల స్వీకరణ



11

# యువతకు ఉపాధి అవకాశాలు & నైపుణ్యాభివృద్ధి

- **90 మంది ST నిరుద్యోగ యువతకు** కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు
- జూనియర్ లాయర్లకు రూ.10 వేలు భృతి పెంచాం.
- 700 కోయ భారతి టీచర్ **పోస్టులు భర్తీ**
- **జూనియర్ కాలేజీల్లో 700 కాంట్రాక్టు**, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సేవలు పునరుద్ధరణ
- 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో **3619 కాంట్రాక్టు లెక్చరర్ల పోస్టుల పునరుద్ధరణ**
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ
- జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు సాధించేలా రాష్ట్రానికి చెందిన నర్సింగ్ విద్యార్థినులకు
- జర్మన్ భాషలో శిక్షణ, స్కిల్ బీతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం
- అత్యుత్తమ ప్రతిభ గత క్రీడాకారులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగావకాశాలు
- 224 మంది క్రీడాకారులకు పెండింగ్ లో ఉన్న **రూ.7.96 కోట్ల** ప్రోత్సాహకాలు విడుదల
- MSME లకు ప్రభుత్వ గ్యారంటీతో **రూ.1000 కోట్ల రుణాలు**
- ఐటీ ఉద్యోగుల కోసం రుషికొండ ఐటీ పార్కుకు నాలుగు ఉచిత బస్సులు ప్రారంభం



## 12 టీచర్ల నియామకాలు & విద్యా వ్యవస్థ బలోపేతం

### మెగా డీఎస్సీ.. 16,347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి ప్రధాన ఎన్నికల హామీ అయిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడమైంది. నోటిఫికేషన్ అనుగుణంగా పరీక్షలు జరుగుతున్నాయి. 2025 ఆగస్టు నెలాఖరులోగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ముగియనుంది. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో ఎక్కువ మంది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వ హయాంలో నియమితులైన వారే అన్నది జగమెరిగిన సత్యం.




* డీఎస్సీ ద్వారా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల భర్తీకి నిర్ణయం, జీవో జారీ
* శాప్ లోని శాశ్వత ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు

13

# పాఠశాల విద్యార్థులకు ఉచిత పథకాలు

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ
- వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్, 25 మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పు
- ప్రతిష్ఠాత్మకమైన IIT, NIT, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలు
- రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించేలా ఉచిత నైపుణ్య శిక్షణ
- రూ. 953.71 కోట్లతో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం
- ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం అమలు
- పోటీపరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్
- రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచిత పుస్తకాలు, బ్యాగులు పంపిణీ
- టెన్త్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం



14

# ఉన్నత విద్యా బకాయిల విడుదల & స్కాలర్‌షిప్‌లు

- ఫీజు రీయింబర్స్మెంట్ విధానంలో ఇబ్బందులను అధిగమించి కాలేజీ యాజమాన్యాల అకౌంట్లకే నిధులు జమ చేసేలా చర్యలు, ఇప్పటివరకు రూ.1388 కోట్ల బకాయిలు విడుదల, 6.5 లక్షల మందికి ప్రయోజనం
- జూనియర్ న్యాయవాదుల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరణ, రూ.10 వేల ఆర్థిక సాయం
- గత ప్రభుత్వంలో నిలిపివేసిన విదేశీ విద్య బకాయిలు రూ.33 కోట్లు విడుదల, 640 మందికి ప్రయోజనం
- గత ప్రభుత్వంలో చెల్లించని రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు విడుదల
- రూ.20.52 కోట్ల కాస్మొటిక్ ఛార్జీల బకాయిల విడుదల
- ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా రూ.133.78 కోట్లతోపాటు రాష్ట్ర వాటాగా రూ.89.18 కోట్లు విడుదల
- రాష్ట్రంలో 40,781 పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తి

15

# అధ్యాపకుల సంక్షేమం & గౌరవ వేతనాలు

జీవో 117 రద్దు, యాప్స్ భారం నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు

పాఠశాలల విద్య వ్యవస్థకే ప్రమాదకరంగా మారిన జీవో 117ను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం రద్దు చేసింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు, వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ ఉండాలనే నిబంధనలను పక్కన పెట్టింది. దీనివల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మళ్లీ 3, 4, 5 తరగతులు ఏర్పాటు కానున్నాయి. జీవో 117 రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారు ఇచ్చిన హామీని నెరవేర్చారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు భారంగా మారిన యాప్స్ ను తొలగించారు.



- పాఠశాల విద్య శాఖలో సమూల మార్పులు
- జీవో 117 రద్దుతో పాఠశాలల మనుగడకు రక్షణ
- ఉపాధ్యాయులపై పనిభారం మోపుతున్న యాప్స్ తొలగింపు
- నవంబరు 14న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగుతో విప్లవాత్మక సంస్కరణలు

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల గౌరవ భృతి **రూ.150 నుంచి రూ.375కు పెంపు.** గరిష్టంగా **నెలకు రూ.27 వేలు** వేతనం అందుకునేలా నిర్ణయం. **475 జూనియర్ కాలేజీల్లో పనిచేసే 1177 మంది** గెస్ట్ లెక్చరర్లకు లబ్ధి



16

# పోలీసు నియామకాలు & శాఖాపరమైన సంక్షేమం



శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు పనిచేస్తున్న పోలీసుల సంక్షేమంపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రత్యేక దృష్టి పెట్టారు. పోలీసు సోదరులకు ఎప్పటి నుంచో బకాయి ఉన్న సరెండర్ లీవు మొత్తం రూ.213 కోట్లను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎండ, వాన, రాత్రి, పగలు అన్న తేడా లేకుండా పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి ఆర్థిక భరోసా లభించినట్లైంది. విధి నిర్వహణలో ఒత్తిడి కారణంగా పోలీసులు ఒక రోజు సెలవు తీసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టంగా మారుతుంది. అందుకే పోలీసుల ఎర్నడ్ లీవులను సరెండర్ చేయడం ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందుతుంటారు. పోలీసు సోదరుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సరెండర్ లీవు మొత్తాన్ని విడుదల చేసి పోలీసు కుటుంబాల్లో ఆనందం నింపారు.

- నిరుద్యోగ కానిస్టేబుల్ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 2022లో నిలిపివేసిన పోస్టుల భర్తీ ప్రక్రియ పునఃప్రారంభం
- సీఐడీలో 28 హోంగార్డు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్, మే నెలలో ప్రారంభమైన సెలక్షన్ ప్రక్రియ
- మాజీ సైనికోద్యోగుల కార్పొరేషన్ ఏర్పాటు
- రాష్ట్ర పోలీసు సంక్షేమ నిధికి ఏటా రూ.20 కోట్లు
- రాష్ట్రంలో రెండు పోలీసు శిక్షణ కేంద్రాలు
- పోలీస్‌శాఖ-రూ.8,495 కోట్లు బడ్జెట్ లో కేటాయింపులు
- ఎస్సై పోస్టులకు 65% ప్రత్యక్ష నియామకాలు - పోలీసు రిక్రూట్మెంట్ నిబంధన సవరణ - జారీ చేసిన ప్రభుత్వం

17

# దేవాదాయ శాఖ అర్చకుల, సిబ్బంది సంక్షేమం

## సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట

సర్వ మతాలను ఆదరించడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిగారి సంకల్పం. హిందూ, క్రిష్టియన్, ముస్లిం సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు అహర్నిశలు కృషి చేస్తోన్న అర్చకులు, పాస్టర్లు, ఇమాము, మౌజన్ వంటివారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఇప్పటివరకు ఆయా వర్గాల వారికి ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రజలను సన్మార్గంలో నడిపించే మత పెద్దలు, గురువులకు అండగా నిలుస్తోంది.




- వేద విద్యార్థుల భృతి : **రూ. 3 వేలు**
- అర్చకుల వేతనం : **రూ.15 వేలుకు** పెంపు
- ప్రతి ఆలయ ట్రస్టు బోర్డులో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు సభ్యత్వం
- ఆలయాల్లో ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చే మొత్తం **రూ.5 వేల నుంచి రూ.10 వేలకు** పెంపు. **సుమారు 6,000 ఆలయాలకు** ప్రయోజనం



### అధికారికంగా శ్రీ కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిర్ణయించారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా పూజలు అందుకున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ మాతకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్వయంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. 2025 జనవరి 31న తొలిసారిగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. సత్యసాయి జిల్లా పెనుగొండలో అమ్మవారి ఆలయాన్ని దర్శించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తొలిసారి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు.

18

# సామాజిక భద్రత
# & అసంఘటిత కార్మికుల సంక్షేమం

## ఉచిత ఇసుక విధానం - భవన నిర్మాణ రంగానికి ప్రోత్సాహం

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రమాణస్వీకారం చేసిన నెల రోజుల్లోపే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చారు. 2024 జూన్ 12న ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు గారు ప్రమాణ స్వీకారం చేస్తే అదే ఏడాది జులై 8 నుంచి రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు అవుతోంది. దీనివల్ల ప్రజలకు పూర్తి ఉచితంగా ఇసుక లభ్యమవుతోంది. స్థానిక సంస్థలు వసూలు చేసే సీనరేజ్ ఫీజును కూడా ప్రభుత్వం రద్దు చేసింది.




- ఉచితంగా ఇసుక
- సీనరేజీ ఫీజు - రూ.0
- నిర్వహణ ఖర్చు - రూ.0
- తవ్వకాల ఖర్చు, జీఎస్టీ - రూ.0

1. 100 రోజుల్లో 1.07 లక్షల కుటుంబాలకు 466 లక్షల ఉపాధి పని దినాల కల్పన
2. ఉపాధి హామీ పథకం కింద రూ.2వేల కోట్ల బకాయి విడుదల
3. పని ప్రదేశంలో కూలీలు మృతి చెందినా.. పూర్తిగా అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి రూ.50 వేలు నష్ట పరిహారం
4. అమరావతిలో 150 పడకలతో కార్మిక ఆసుపత్రి నిర్మాణం
5. కార్మికుల ఆరోగ్య భద్రతకు 30 డిస్పెన్సరీలు ఏర్పాటు
6. అచ్చుతాపురం ఫార్మా ప్రమాద మృతులు 17 మందికి ఒక్కొక్కరికి కోటి చొప్పున రూ.17 కోట్లు, తీవ్రంగా గాయపడ్డ 36 మందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, గాయపడ్డ 10 మందికి ఒక్కొక్కరికి 25 లక్షల ఆర్థిక సాయం
7. ఈ-శ్రమ్ పోర్టల్ అనుసంధానంలో దేశంలోనే ఏపీ మొదటి స్థానం
8. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులకు ఆహ్వానం, ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులు



# అభివృద్ధి

# సర్వోతోముఖాభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్

దార్శనిక నేత, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోంది. గత పాలన విధ్వంసం నుంచి కోలుకున్న రాష్ట్రం అన్నిరంగాల్లో వికసిస్తోంది. రాజధాని అమరావతి, రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పాలనపై నమ్మకంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. ఏడాదిలో 9.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి సమర్థ నాయకత్వంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశంలో రెండవ అత్యధిక వృద్ధి రేటును మన రాష్ట్రం సాధించింది. గత ప్రభుత్వంలో కేవలం 6.19 శాతం మాత్రమే గ్రోత్ రేట్ ఉండేది. ఏడాది పాలన కాలంలోనే వృద్ధి రేటు 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదైంది. పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక సంస్కరణలు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలో ఒక్కో ప్రాంతానికి ఒక్కో తరహా పరిశ్రమలను రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు, గౌరవ మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారు. వారి ప్రయత్నాల ఫలితంగా పెట్టుబడులు రావటమే కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధి విస్తరిస్తోంది. తద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి దిశగా జోరుగా అడుగులు పడుతున్నాయి.




**వృద్ధి రేటులో దేశంలోనే 2వ స్థానం - 8.21 శాతం వృద్ధి రేటుతో రికార్డు**

**ఏడాదిలో 2.02 శాతం (అదనంగా) పెరిగిన వృద్ధి రేటు**

**2023-24లో రూ.2,37,951 గా ఉన్న తలసరి ఆదాయం... ఏడాదిలో రూ.2,66,240కి పెంచగలిగాం.**

19

# పారిశ్రామిక వృద్ధి, నూతన పెట్టుబడుల ఆకర్షణ

## రూ.9.4 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగాలు

ఆర్థిక వనరులు పెంచుకోవడం, ఆర్థిక భద్రత సాధించడమే అజెండాగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి పాలన మొదలైంది. ఆర్థికంగా పతనావస్థకు చేరుకున్న రాష్ట్రాన్ని నవ శకం వైపు నడిపించాలంటే సంపద సృష్టించడమొక్కటే మార్గమని నమ్మారు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు. సంపద సృష్టిస్తేనే ప్రజలకు మెరుగైన సంక్షేమం అందుతుందనే భావనతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడుల సాధనకు ప్రయత్నించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ రంగాల్లో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. వచ్చే ఐదేళ్లలో ఈ పెట్టుబడుల ద్వారా పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం పనిచేస్తోంది. ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి సమర్థ నాయకత్వంపై విశ్వాసంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరున్న సంస్థలు రాష్ట్రంలో వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

**రూ.9.40 లక్షల కోట్ల**
ఏడాదిలో మొత్తం పెట్టుబడులు

**సుమారుగా 8.5 లక్షల**
మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



## ఏడాది పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలు

- **రూ.1.87 లక్షల కోట్ల** పెట్టుబడులు పెట్టనున్న ఎన్టీపీసీ సంస్థ. **తద్వారా 1.6 లక్షల మందికి ఉపాధి.**
- రామయపట్నంలో **రూ.70 వేల కోట్ల** భారీ పెట్టుబడితో **బీపీసీఎల్** రిఫైనరీ ప్రాజెక్ట్
- అనకాపల్లి జిల్లాలో **ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రూ.61.78 వేల కోట్ల పెట్టుబడి**. 21 వేల మందికి ఉపాధి
- **రూ.65 వేల కోట్ల** పెట్టుబడులు పెట్టనున్న **రిలయన్స్ సంస్థ**, ప్రభుత్వంతో ఎంవోయూ
- రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో **రూ.60 వేల కోట్లు పెట్టుబడులు** పెట్టనున్న **సెరెంటికా గ్లోబల్**
- **రూ.5.వేల కోట్లు** పెట్టుబడులు, 1,495 మందికి ఉపాధి కల్పించనున్న **ఎల్జీ ఎలక్ట్రానిక్స్**
- **రూ.1,430 కోట్ల** పెట్టుబడులు, 565 మందికి ఉపాధి కల్పించనున్న **కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్**
- **రూ.3,798 కోట్ల** పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు కల్పించనున్న **ఫిలిప్ కార్బన్ బ్లాక్** సంస్థ
- **రూ.1,046 కోట్ల** పెట్టుబడులు, 2,381 మందికి ఉద్యోగాలు కల్పించనున్న **ఆజాద్ ఇండియా మొబిలిటీ** సంస్థ
- **గోద్రెజ్** సంస్థ పెట్టుబడులు **రూ.2,800 కోట్లు**
- **ఆస్తా గ్రీన్ ఎనర్జీ రూ.8,240 కోట్లు** పెట్టుబడులు, 4 వేల మందికి ఉపాధి
- **గ్రీన్ కో Apo1 IREAP ఇన్ఫ్రా సంస్థ రూ.2 వేల కోట్ల** పెట్టుబడులు, 1,725 మందికి ఉపాధి
- రామయపట్నంలో **రూ.60 వేల కోట్లతో హిందుస్తాన్ పెట్రోలియం**(రిఫైనరీ) పరిశ్రమ
- రామయపట్నంలో **రూ.43 వేల కోట్లతో ఇండోసోల్** సోలార్ పరిశ్రమ
- రామయపట్నంలో **రూ.10 వేల కోట్లతో జాన్సన్ ఇన్‌ఫ్రా** పరిశ్రమ
- రామయపట్నంలో **రూ.50 వేల కోట్లతో జేఎస్‌డబ్ల్యూ** పరిశ్రమ
- దగదర్తిలో **రూ.4.5 వేల కోట్లతో ఉత్కర్ష లిమిటెడ్** పరిశ్రమ
- బోగోలు(జువ్వలదిన్నె)లో **రూ.2 వేల కోట్లతో హెచ్‌పీసీఎల్** సంస్థ
- అల్లూరి జిల్లా, గుజ్జిలిలో **రూ.14.32 వేల కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న నవయుగ ఇంజినీరింగ్ సంస్థ. 3,450 మందికి ఉద్యోగావకాశాలు
- అన్నమయ్య జిల్లా కొమ్మూరులో **రూ.10 వేల కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న మేగా ఇంజినీరింగ్ సంస్థ, 3 వేల మందికి ఉద్యోగావకాశాలు
- కాకినాడలో ఫెర్టిలైజర్ రంగంలో **రూ.1,539 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **కోరమండల్.** 750 మందికి ఉద్యోగావకాశాలు
- విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన **టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్**

- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో **రూ.305 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ ప్రెన్యూవర్స్ ఆఫ్ ఇండియా ALEP. 6 వేల మందికి ఉద్యోగావకాశాలు
- నాయుడుపేటలో **రూ.4.2 వేల కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **ప్రీమియం ఎనర్జీస్**. 1,500 మందికి ఉద్యోగావకాశాలు
- విజయనగరంలో **రూ.2,063 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **మా మహామాయ ఇండస్ట్రీస్**. వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు
- **శ్రీ సిటీలో రూ.839 కోట్లు**, 692 ఉద్యోగాలతో **ఎల్జీ పాలిమర్స్** పరిశ్రమ
- **శ్రీ సిటీలో రూ.1,055 కోట్లు**, 515 ఉద్యోగాలతో ప్రొటీరియల్ సంస్థ ఏర్పాటుకు ఒప్పందం
- **రూ.459 కోట్లు**, 559 ఉద్యోగాల కల్పనకు స్నేహ ఫార్మ్స్
- సత్యసాయి జిల్లాలో **రూ.585 కోట్లు, 477** ఉద్యోగాల కల్పనకు **పెట్రా సెలికాన్**
- కృష్ణా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో **రూ.500 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **అవిసా ఫుడ్స్ అండ్ ఫ్యూయల్స్**, 500 మందికి ఉద్యోగావకాశాలు
- నంద్యాల జిల్లాలో **రూ.478 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **రామ్కో సిమెంట్స్**, 550 మందికి ఉద్యోగావకాశాలు
- సత్యసాయి జిల్లాలో **రూ.1,198 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **HFCL&NWML**, 870 మందికి ఉద్యోగావకాశాలు
- శ్రీకాకుళం జిల్లాలో **రూ.32 కోట్లు** పెట్టుబడులు పెట్టనున్న **టాప్ స్టోన్ మెటల్స్ & అలాస్ ఇండియా**, 200 మందికి ఉద్యోగావకాశాలు
- వెంకటాచలంలో **రూ.725 కోట్లతో క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ** సంస్థ
- మనుబోలులో **రూ.360 కోట్లతో శ్రీచక్ర లిమిటెడ్** సంస్థ
- వెంకటాచలంలో **రూ.315 కోట్లతో విశ్వసముద్ర** లిమిటెడ్ సంస్థ
- విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుర్చుకున్న లులు మాల్ యాజమాన్యం
- విశాఖలో రూ.172 కోట్లతో యూనిటీ మాల్





- HCL రెండో దశ విస్తరణ, 15 వేల మందికి ఉపాధి
- జైరాజ్ ఇస్పాత్ రెండో దశ విస్తరణ
- ఏపిలో యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చిన అపోలో
- తిరుపతిలో వైఫై రూటర్స్ తయారీ పరిశ్రమ స్థాపించనున్న Celkon "Resolute Electronics"
- మడకశిరలో రెండు భారీ గార్మెంట్ పరిశ్రమలు పెట్టటానికి ముందుకు వచ్చిన "Indian Design Garments"
- **రూ.100 కోట్లతో** చిత్తూరులో ప్లాంట్ పెట్టనున్న **బెల్జియం** సంస్థ వెర్మీరెన్ కంపెనీ
- కృష్ణపట్నంలో బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు **విన్ ఫాస్ట్** సంస్థ ఒప్పందం
- శ్రీసిటీలో **రూ.1,570 కోట్ల** పెట్టుబడులతో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభం
- రాష్ట్రంలో **స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్** సంస్థ ఏర్పాటుకు ఒప్పుకున్న టాటా సంస్థ
- విజయవాడలో **అల్లానా గ్రూప్ సంస్థ** చికెన్ ప్రాసెసింగ్ యూనిట్, **రూ.100 కోట్ల** పెట్టుబడి
- శ్రీ సత్యసాయి జిల్లాలో **ఏరోస్పేస్ రంగం**లో పెట్టుబడులు పెట్టనున్న జేకే గ్రూప్ సంస్థ
- **రూ.70 కోట్లతో** కొప్పర్తి పారిశ్రామికవాడలో **ఛానల్ ప్లే సంస్థ** సౌండ్ సిస్టమ్ తయారీ పరిశ్రమ, 900 మందికి ఉద్యోగావకాశాలు
- **రూ.120 కోట్లతో** కొప్పర్తి పారిశ్రామికవాడలో టెక్నోడోమ్ సంస్థ, 800 మందికి ఉద్యోగాలు
- **రూ.45 కోట్లతో** కొప్పర్తి పారిశ్రామికవాడలో డీజీజీ గార్మెంట్స్ సంస్థ ఏర్పాటు, 2,100 మందికి ఉద్యోగావకాశాలు
- నక్కపల్లిలో **రూ.14 వేల కోట్ల** పెట్టుబడితో **బల్క్ డ్రగ్ పార్కు** ఏర్పాటుకు కేంద్రం ఆమోదం. 70 వేల మందికి ఉపాధి
- **రూ.50 కోట్ల** పెట్టుబడితో రాష్ట్రానికి డల్లాస్ టెక్ సెంటర్, 2 వేల మందికి ఉద్యోగావకాశాలు
- అనకాపల్లిలో బాలాజీ ఆక్షన్ బిల్డ్ విల్ **రూ.1,174 కోట్ల** పెట్టుబడులు, 1,500 మందికి ఉద్యోగావకాశాలు
- కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక పార్కుల్లో **రూ. 25 వేల కోట్ల** పెట్టుబడి, 75 వేల మందికి ఉపాధి
- కేంద్రం భాగస్వామ్యంతో లేపాక్షిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు

**7 ఎస్ఐపీబీల్లో 95 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనిద్వారా రూ.5,34,684 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, 4,73,969 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి.**



# పోలవరం ప్రాజెక్టు పూర్తి, జల వనరుల సద్వినియోగం

పోలవరానికి రూ.12,157 కోట్లు సాధించడం జరిగింది.

కేంద్ర బడ్జెట్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా మరో రూ. 12,157 కోట్ల కేటాయింపు

పోలవరం నిర్మాణానికి సంబంధించి 30,436 కోట్ల డీపీఆర్ కు కేంద్రం ఆమోదం. రూ.2800 కోట్లు విడుదల

కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి చర్యలు

పోలవరం ఎడమగట్టు ప్రధాన కాల్వ విశాఖ వరకు ఉత్తరాంధ్ర సాగు, త్రాగు జలాలకు రూ.959 కోట్లు కేటాయింపులు, పాలనామోదం

సాగునీటి ప్రాజెక్టులకు బధ్రతకు (డ్యామ్ రీహాబిలేషన్ అండ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్ డ్రిప్) రూ.667 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు. ఇందులో 70 శాతము కేంద్ర వాటా. 30 శాతం రాష్ట్ర వాటా

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 60 వేల ఎకరాలకు సాగు నీరు

ఖరీఫ్, వరద సీజన్ లో అత్యవసర పనుల నిమిత్తం 795 పనులు చేపట్టేందుకు 79.01 కోట్లు ఆమోదం

ఖరీఫ్ సీజన్ లో ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రాజెక్టు కింద పాత ఆయకట్టు 64 వేల ఎకరాలతో పాటు కొత్తగా తవ్విన కాలువల ద్వారా 84 వేల ఎకరాలకు నీరు విడుదల

నాలుగున్నరేళ్ల తరువాత ఏలేరుకు సాగునీరు విడుదల.. దీంతో 53 వేల ఎకరాలు సాగునీటి సరఫరా

ముక్త్యాల పథకం ప్రారంభానికి చర్యలు

పోలవరం గ్యాప్ 1 రాక్ ఫిల్ డ్యాం పనులు ప్రారంభం... 25 మీటర్ల ఎత్తు, 540 మీటర్ల పొడవున నిర్మించనున్నారు

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ఫేజ్ 2, ప్యాకేజీ 5 పనులకు రూ.765 కోట్లతో పరిపాలనా ఆమోదం తెలిపిన జలవనరుల శాఖ...

రూ.2,800 కోట్లతో పోలవరం జలవిద్యుత్ పనులు... 2027 నాటికి పూర్తి చేస్తామని ఏపీ జెన్ కో డైరెక్టర్ ప్రకటన

గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం...

రూ.4,530 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసిన జలవనరుల శాఖ

మార్చి 12 పోలవరం ప్రాజెక్ట్ కు రూ.2,704 కోట్లు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన

ఒక్క ఏడాదిలోనే 6 శాతం
పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి






ఆంధ్రప్రదేశ్‌లో జలవనరుల పునరుద్ధరణ మరియు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విభజన చట్టం కింద పోలవరం ప్రాజెక్టుకు నిధులు సాధించడంతో పాటు, జలవనరుల పునరుద్ధరణకు అనేక చర్యలు తీసుకొంది. అమృత్ 2.0 పథకం కింద జలవనరుల పునరుద్ధరణ, మురుగునీటి శుద్ధి, వర్షపు నీటి సంరక్షణ, మరియు సురక్షిత తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తోంది. రక్షిత తాగునీరు అందించడానికి "ఫిల్టర్ బెడ్స్" ఏర్పాటును మోడల్‌గా తీసుకుంటున్నారు.

---

సాగునీటి ప్రాజెక్టుల విషయానికి వస్తే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఎడమగట్టు ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సాగు, త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు నిధులు కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టుల భద్రతకు ప్రపంచ బ్యాంకు నిధులు సమకూరుస్తున్నాయి. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఖరీఫ్, వరద సీజన్‌లలో అత్యవసర పనులను చేపట్టడానికి నిధులు మంజూరు చేశారు. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రాజెక్టు కింద పాత, కొత్త ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత ఏలేరుకు సాగునీరు విడుదల చేయడంతో వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయి. ముక్త్యాల పథకం ప్రారంభానికి కూడా చర్యలు తీసుకుంటున్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనులు, పోలవరం జలవిద్యుత్ పనులు వేగవంతం చేస్తున్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేశారు. ఇవన్నీ రాష్ట్రంలో సాగునీటి లభ్యతను పెంచి, రైతాంగానికి మేలు చేసే లక్ష్యంతో చేపట్టారు

21

# నిరంతర విద్యుత్ సరఫరా & పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు

## నిరంతర విద్యుత్ సరఫరా & పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు

**పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఇప్పటివరకు (మే28, 2025)... 57.71 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా...రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం.**

- అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.3.5 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్న SAEL సంస్థ. తద్వారా 2 వేల మందికి ఉద్యోగాలు
- కర్నూలు, అనంతపురంలో రూ.4 వేల కోట్లతో ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టునున్న టాటా పవర్. 2,760 మందికి ఉద్యోగాలు
- కర్నూల్ జిల్లాలో ఇంధన రంగంలో రూ.4,436 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అయానా ఎకోరెన్ ఎనర్జీ ఇండియా. 639 మందికి ఉద్యోగాలు
- కర్నూలులో ఇంధన రంగంలో రూ.3,142 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఆంపిన్ ఎకోరెన్ ఎనర్జీ ఇండియా. తద్వారా 1200 మందికి ఉద్యోగాలు
- అనంతపురంలో ఇంధన రంగంలో రూ.567.73 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఎన్ఎస్ఎల్ ఎకోరెన్ ఎనర్జీ ఇండియా. 170 మందికి ఉద్యోగాలు
- అనంతపురం, కడప జిల్లాల్లో ఇంధన రంగంలో రూ.227 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఎకోరెన్ ఎనర్జీ ఇండియా. తద్వారా 1,725 మందికి ఉద్యోగాలు
- నంద్యాల, కడప జిల్లాల్లో ఇంధన రంగంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న క్లీన్ ఎనర్జీ హైబ్రిడ్3 సంస్థ. 650 మందికి ఉద్యోగాలు
- ఆటోమొబైల్ రంగంలో రూ.76 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న TAFE Pareshia సంస్థ. తద్వారా 250 మందికి ఉద్యోగావకాశాలు
- సోలార్ ఎనర్జీ రంగంలో రూ.2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్న IRAP సంస్థ. తద్వారా 1,725 మందికి ఉద్యోగావకాశాలు
- కాకినాడలో ఇంధన రంగంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న జాన్ కోకరిల్. తద్వారా 500 మందికి ఉద్యోగాలు
- సత్యసాయి, అనంతపురం జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.918 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న ఆస్పైర్ ఎనర్జీ. తద్వారా 150 మందికి ఉద్యోగావకాశాలు



- అనంతపురం జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.972 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న అనంతపురం రెన్యూవబుల్ ఎనర్జీ. తద్వారా 225 మందికి ఉద్యోగావకాశాలు
- సత్యసాయి జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.1,163 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న కడప రిన్యూవబుల్ ఎనర్జీ. తద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు
- కర్నూల్ జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.660 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న JSW Neo Energy. తద్వారా 110 మందికి ఉద్యోగావకాశాలు
- అనంతపురం జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.9,450 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న రెన్యూ విక్రమ్ శక్తి. తద్వారా 1,860 మందికి ఉద్యోగావకాశాలు
- తిరుపతి, సత్యసాయి జిల్లాలో సోలార్ ఎనర్జీ రంగంలో రూ.9,450 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న చింతా గ్రీన్. తద్వారా 9,300 మందికి ఉద్యోగావకాశాలు
- అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో 4 వేల మెగావాట్లు సోలార్ పార్కులు ఏర్పాటు
- సూర్యఘర్ పథకం పైలట్ ప్రాజెక్టుగా తూర్పునాయుడుపాలెం
- కుప్పంలో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్
- పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్
- రూ.28 వేల కోట్లతో ట్రాన్స్‌కో నెట్‌వర్క్
- వ్యర్థాలతో విద్యుదుత్పత్తికి కార్యచరణ
- సాగునీటి "విద్యుత్" ప్రాజెక్టులు
- ప్రభుత్వ కార్యాలయాలకు సౌర వెలుగులు!
- నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్
- రాష్ట్రంలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టంకు కేంద్రం అనుమతి
- రాయలసీమ నుంచి ఉత్తరాంధ్రకు గ్రీన్ ఎనర్జీ కారిడార్



22

# అమరావతి: నవ్యాంధ్ర ప్రగతికి ప్రతీక ప్రపంచస్థాయి నగరంగా మన రాజధాని

**రాష్ట్ర అభివృద్ధికి 'గ్రోత్ ఇంజిన్'గా, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, విస్తృత పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో పొరుగు రాష్ట్రాలకు ధీటైన నగరంగా రూపుదిద్దుకోవడానికి రాజధాని అమరావతి శరవేగంగా అడుగులు వేస్తోంది**





## నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా కీలక అడుగులు



**క్వాంటమ్ వ్యాలీ టెక్నలాజికల్ పార్క్ :** భారతదేశపు మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీ అమరావతిలో ఏర్పాటు. క్వాంటమ్ కంప్యూటింగ్, టెక్నాలజీలో భారత్‌ను ప్రపంచ శక్తిగా నిలపడమే లక్ష్యం. మే 2025లో IBM, TCS, L&Tతో అవగాహన ఒప్పందాలు (MoUలు) కుదిరాయి. జనవరి 1, 2026 నాటికి ప్రారంభం లక్ష్యం.

**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) :** అమరావతిలో ఏర్పాటు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, స్టార్టప్‌లు/MSMEలకు మార్గదర్శకత్వం. విశాఖపట్నం, రాజమండ్రి, అమరావతి, తిరుపతి, అనంతపురంలో ఐదు ప్రాంతీయ కేంద్రాలు. ఏప్రిల్ 2025లో ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి.






**వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF) సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (C4IR) :** అమరావతిలో WEF – ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెసిలెన్స్ ఏర్పాటు (భారతదేశంలో మొదటి థీమాటిక్ C4IR). జూన్ 12, 2025న అధికారిక G.O. జారీ. మూడేళ్లకు ₹36 కోట్లు మంజూరు.

విద్యా & ఆరోగ్య సంస్థలు: అమరావతి "నాలెడ్జ్ సిటీ" విజన్‌లో భాగంగా బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటుకు వెంకటపాలెం గ్రామంలో సుమారు 35 ఎకరాల భూమి కేటాయింపు జరిగింది; 2026 నాటికి కార్యకలాపాలు ప్రారంభం లక్ష్యం. ప్రముఖ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ XLRI క్యాంపస్ ఏర్పాటుకు కూడా భూమి కేటాయించబడింది, ఇది 1,500 మంది విద్యార్థులతో విశ్వవిద్యాలయంగా ప్రారంభం కానుంది. SRM, అమృత, VIT, NID వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఇప్పటికే అమరావతిలో పనిచేస్తున్నాయి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) ఒక జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS) కూడా ఇప్పటికే పనిచేస్తూ, విస్తరణ పనులు మొదలెట్టింది. యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుకు గూగుల్ ముందుకు వచ్చింది.

## సమగ్ర అభివృద్ధి & ప్రస్తుత పనుల పురోగతి

**ఆర్థిక కేటాయింపులు & భాగస్వామ్యాలు :** రాజధాని నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ₹6,000 కోట్లు కేటాయించారు.

భారత ప్రభుత్వం నుండి ₹15,000 కోట్లు, ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ADB), హడ్కో వంటి అంతర్జాతీయ సంస్థల నుండి నిధుల పునరుద్ధరణ.

₹30,000 కోట్లతో అమరావతిలో కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

రాజధాని ప్రాజెక్టు పునరుజ్జీవం: ఐదేళ్ల విరామం తర్వాత ₹65,000 కోట్ల అమరావతి నగర ప్రాజెక్టు తిరిగి ప్రారంభమైంది. ఫేజ్-1 మూడేళ్లలో పూర్తి చేయడం లక్ష్యం.





**మౌలిక సదుపాయాలు:** మే 2025లో ₹58,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది (శాసనసభ, హైకోర్టు, సచివాలయం, గృహాలు, రహదారులు, వరద నివారణ ప్రాజెక్టులు).

# నిర్మాణ పనుల పురోగతి

సైకిల్ ట్రాక్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (SWD) పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

పవర్ డక్ట్ ఎర్త్ వర్క్, వర్షపునీటి కాలువల తవ్వకం పురోగతిలో ఉంది.

జంగిల్ క్లియరెన్స్, రెట్రోఫిట్టింగ్, రోడ్డు నిర్మాణం (బీఆర్‌టీ రోడ్డు తవ్వకం, C&G, డీవాటరింగ్) పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

డిజైన్ పనులు, కాలువల తవ్వకం, వంతెనల పైల్ ఫౌండేషన్ పనులు చురుగ్గా ఉన్నాయి.

కొన్ని పనులకు అగ్రిమెంట్లు కుదరాల్సి ఉంది; కొన్ని భూసేకరణ సమస్యల వల్ల ఇంకా ప్రారంభం కాలేదు.

ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై ప్రభుత్వ దృష్టి, అమరావతిని స్మార్ట్, సుస్థిర, వినూత్న రాజధానిగా నిర్మించాలనే బలమైన నిబద్ధతను సూచిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ వృద్ధికి, కీలక రంగాలలో ప్రతిభను, పెట్టుబడులను ఆకర్షిస్తుంది.






23

# సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (MSME) ప్రోత్సాహం

**ఈ రంగాల పురోగతికి పలు పథకాలు, ఒప్పందాలు వేగంగా అమలవుతున్నాయి.**

ఎంఎస్ఎంఈ రంగం ద్వారా పెట్టుబడులు సాధించడానికి దేశంలోనే అనుకూలమైన, వినూత్న వివిధ పాలసీలు తెచ్చారు.

కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు ఉపాధికి కేంద్రం నుంచి ఆమోదం సాధించింది.

విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి. గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఇప్పటికే ఆమోదం పొందింది. మరో రిఫైనరీ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

MICRO, SMALL & MEDIUM ENTERPRISES
सूक्ष्म, लघु एवं मध्यम उद्यम
OUR STRENGTH • हमारी शक्ति
सत्यमेव जयते
Ministry of MSME, Govt. of India

## నిర్ణయాలు & విధానాలు:

- 5 ఏళ్ళు దోచుకుని తిన్న రివర్స్ టెండరింగ్ విధానం రద్దు.
- కేంద్రం భాగస్వామ్యంతో లేపాక్షిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు చర్చలు.
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన. 100 పారిశ్రామికవేత్తలతో, దిగ్గజ టెక్ కంపెనీ సీఈవోలతో చర్చలు.
- పీపీపీ విధానంలో 5 ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు.
- ఐదేళ్లలో ₹10 వేల కోట్ల పెట్టుబడులు, 2 లక్షల మందికి ఉపాధి కల్పన, బిలియన్ డాలర్ల వస్త్ర ఎగుమతులు సాధించాలనే లక్ష్యంగా 2024-29 టెక్స్‌టైల్స్ & గార్మెంట్స్ పాలసీ.
- షిప్పుల తయారీ, రిపేర్లు, పోర్టుల అభివృద్ధి, గ్రీన్ పోర్ట్స్, స్మార్ట్ పోర్ట్స్ వంటివి అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు కొరియన్ బ్యాంక్ (KEXIM) ముందుకు వచ్చింది.
- వస్త్ర రంగంపై రాయితీల వర్షం కురిపించారు.
- దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇస్తున్నాయి

**2027-28 ఆర్థిక సంవత్సరానికి 15,000 MSMEలు, 2 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ప్రయత్నిస్తున్నాం.**

# కొప్పర్తి పారిశ్రామిక పార్కు
# రాయలసీమ ప్రగతికి నూతన ప్రస్థానం!

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక భవిష్యత్తులో కీలక మలుపుగా కొప్పర్తి పారిశ్రామిక నోడ్ నిలుస్తోంది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, రాయలసీమ నడిబొడ్డున ఈ భారీ పారిశ్రామిక కేంద్రం రూపుదిద్దుకుంటోంది. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్ (VCIC)లో భాగంగా కొప్పర్తిని పారిశ్రామిక హబ్‌గా కేంద్రం ఇదివరకే ప్రకటించినప్పటికీ, గత ప్రభుత్వ సహకారం లేకపోవడంతో ఆగిపోయిన ఈ కల, ప్రస్తుత ప్రభుత్వం చొరవతో వేగంగా కార్యరూపం దాల్చుతోంది. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్లు కోసం రూ.5,000 కోట్లు కేటాయింపు.

## భారీ పెట్టుబడులు - లక్షల ఉద్యోగాలు:

కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలో, పెండ్లిమర్రి, సీకేదిన్నె, వల్లూరు మండలాల పరిధిలో విస్తరించి ఉన్న 6,740.44 ఎకరాల ప్రాంతాన్ని కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌గా గుర్తించి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోడ్ ద్వారా రూ.17,310 కోట్ల భారీ పెట్టుబడులు ఆకర్షించబడతాయని అంచనా. దీనితో 1.76 లక్షల మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చనుంది.






## అత్యాధునిక మౌలిక వసతులు - కంపెనీల ఆకర్షణ:

కొప్పర్తి పారిశ్రామిక పార్కు అభివృద్ధికి మొదటి దశ కింద రూ.2,136.51 కోట్లను (భూసేకరణతో సహా) ప్రభుత్వం ఆమోదించింది. ఇందులో రూ.1264.44 కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకే కేటాయించబడ్డాయి. గుర్తించిన భూములు రాష్ట్ర రహదారి-51 వెంట ఉండటం లాజిస్టిక్స్ పరంగా ఎంతో ప్రయోజనకరం. ఇప్పటికే రూ.150 కోట్లతో చేపట్టిన నీటి సరఫరా పైప్‌లైన్, సంప్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి, త్వరలోనే పారిశ్రామిక అవసరాలకు నీటి లభ్యత అందుబాటులోకి రానుంది.

## కొప్పర్తిలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయి:

- టెక్నోడోమ్ పరిశ్రమ: రూ.55.21 కోట్లతో సాంకేతిక పరికరాల ఉత్పాదన.
- చానెల్ ప్లే కంపెనీ: రూ.70 కోట్లతో ఎలక్ట్రానిక్ ఆడియో పరికరాల ఉత్పత్తి.
- అదీప్ ఫార్మా పరిశ్రమ: రూ.70 కోట్లతో 26 ఎకరాల్లో ఏర్పాటు.
- ఈ మూడు పరిశ్రమల ద్వారా సుమారు 9,600 మందికి ఉపాధి లభించనుంది.
- ఆల్ డిక్సన్ కంపెనీ (ఫేజ్-2): అదనపు విస్తరణతో మరో 1,500 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.
- మరో 200 కంపెనీలు కొప్పర్తికి తరలివచ్చే అవకాశాలున్నట్లు సమాచారం.

## 'మిషన్ రాయలసీమ' హామీల అమలు:

మంత్రి నారా లోకేశ్ పాదయాత్రలో ఇచ్చిన 'మిషన్ రాయలసీమ' హామీలలో భాగంగా ఓర్వకల్లుతో పాటు కొప్పర్తి పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయం ద్వారా రవాణా మార్గాలు, ఉపాధి అవకాశాలతో కడప జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల దశ మారనుంది. కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ కూడా కొప్పర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇక్కడ ఆవిష్కరణ-స్నేహపూర్వక పర్యావరణ వ్యవస్థలను నిర్మించడం, MSMEలు మరియు స్టార్టప్‌ల కోసం ప్రత్యేక జోన్‌లు, ఇంక్యుబేటర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు.

కొప్పర్తి పారిశ్రామిక నోడ్ రాయలసీమ ఆర్థిక ప్రగతికి నూతన దిక్సూచిగా నిలవడమే కాకుండా, సమగ్ర రాష్ట్ర అభివృద్ధికి కీలక కేంద్రంగా మారనుంది.



25

# రహదారుల విస్తరణ, అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం గణనీయమైన ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. సుమారు 55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు రాష్ట్రంలో అభివృద్ధి చేయబడుతున్నాయి, వీటిలో 2,376 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయి. రెండున్నర సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి నగరాలకు రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరచబడుతోంది. అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ ప్రక్రియ కూడా ప్రారంభమైంది.





**రోడ్ల మరమ్మతులు & కనెక్టివిటీ**

రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 30,274 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మతులు ప్రారంభమయ్యాయి. గుంతలు లేని రహదారులు కోసం గత ఏడాది నవంబర్ లో రూ.861 కోట్లతో Mission Pot hole free Roads ప్రారంభం. 20,060 కి.మీ. మేర రహదారుల్లో గుంతలు పూడ్చి... మరమ్మతులు చేయడం జరిగింది. వరదలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు కూడా నిధులు కేటాయించారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి 1,962 గిరిజన ప్రాంతాలకు కొత్త రోడ్లు మంజూరు

# ఇతర ముఖ్య ప్రాజెక్టులు





జాతీయ రహదారుల సాధారణ కార్యక్రమం కింద 348 కిలోమీటర్ల మేర హైవేల విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. భారతమాల పరియోజన మొదటి దశలో మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలయ్యాయి. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించారు, 200.06 కిలోమీటర్ల పొడవైన 13 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. గుంటూరు – నల్లపాడు రైల్వే మార్గంలో 4 వరుసల శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది. పిఠాపురంలో ఆర్వోబీ పనులు జరుగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 652 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయి. కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ఆర్టీసీ కోసం 1,400 బస్సులను కొనుగోలు చేశారు.

26

# రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, విమానాశ్రయాలు & ఓడరేవుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ లో రవాణా మౌలిక సదుపాయాలైన రైల్వే, విమానాశ్రయాలు, పోర్టుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ఈ రంగాల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, వాణిజ్యానికి, ప్రయాణ సౌలభ్యానికి కీలకంగా మారింది.



## రైల్వే రంగంలో పురోగతి

రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన కేటాయింపులు అందాయి. గుంటూరు - నల్లపాడు రైల్వే మార్గంలో శంకర్ విలాస్ ఆర్వోబీని నాలుగు వరుసలతో నిర్మించడానికి ఆమోదం లభించింది. ఈ చర్యలు రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, రవాణా సామర్థ్యాన్ని పెంచుతాయి.

## విమానాశ్రయాల విస్తరణ

ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల విస్తరణతో పాటు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతోంది. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు వేగవంతమయ్యాయి, దాదాపు 71 శాతం పూర్తయ్యాయి. దామవరం విమానాశ్రయ భూసేకరణకు ఆమోదం లభించింది. తిరుపతి నుండి ఢిల్లీకి కొత్త విమాన సేవలు ప్రారంభమయ్యాయి. విజయవాడ నుండి ముంబైకి రోజువారీ విమాన సేవలు అందుబాటులోకి రావడంతో గన్నవరం ఎయిర్‌పోర్టు రద్దీగా మారింది. విశాఖ ఎయిర్‌పోర్టులో డీజీ సేవలు ప్రారంభమయ్యాయి. అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి, భూ సమీకరణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో వాటర్ ఎయిర్ పోర్టుల ఏర్పాటును కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.



# పోర్టుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న విశాలమైన తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బందరు పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. 2026 మార్చి నాటికి ఈ పోర్టును పూర్తి చేయాలని ప్రణాళికలు రూపొందించారు. అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్‌కు అనుమతి లభించింది. షిప్పుల తయారీ, రిపేర్లు, పోర్టుల అభివృద్ధి, గ్రీన్ పోర్ట్స్, స్మార్ట్ పోర్ట్స్ వంటి వాటికి కొరియన్ బ్యాంక్ (KEXIM) రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు ముందుకు వచ్చింది. పోర్టు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అదానీ గ్రూప్ వంటి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ ప్రయత్నాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తాయి.



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం విస్తృతంగా దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల రహిత రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయి, 70% గ్రామాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోంది.

# 27 ఆరోగ్య రంగ మౌలిక వసతుల బలోపేతం

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో సిటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు.
టెలి మెడిసిన్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.
విశాఖపట్నంలోని మెడ్ టెక్ జోన్లో మెడ్ టెక్ యూనివర్సిటీ నిర్మాణం ప్రారంభమైంది.



### ఏసీ ఆసుపత్రుల నిర్మాణం:

గుంటూరు ప్రత్తిపాడులో 100 పడకల ఏసీ ఆసుపత్రి నిర్మాణానికి భూ సేకరణకు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ ఆమోదం తెలిపింది.
అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో ఏసీ ఆస్పత్రి నిర్మాణానికి ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.
అమరావతిలో ఏసీ హాస్పిటల్, మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయించారు.
విశాఖలోని ఏపీ మెడ్ టెక్ జోన్ మంకీ పాక్స్ వ్యాధి నిర్ధారణకు ఆర్టీపీసీఆర్ కిట్ ను రూపొందించింది.
దశాబ్దాల మంగళగిరి వాసుల కలను నిజం చేస్తూ 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
గిరిజనులకు డోలీ అవస్థలు తప్పించేందుకు మన్యం జిల్లాలో కంటైనర్ ఆస్పత్రి ఏర్పాటు చేశారు.
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 100 నుంచి 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు.
అమరావతిలో 52 ఎకరాలలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు.
ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతం: కేంద్ర బడ్జెట్‌లో ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి కొత్తగా రూ.162 కోట్లు కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# విద్యా రంగ మౌలిక సదుపాయాల ఆధునీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, ఉన్నత స్థాయి బోధన అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యా మౌలిక సదుపాయలను విస్తరించడంలో పలు కీలక ప్రణాళికలు, ప్రాజెక్టులు వేగంగా అమలవుతున్నాయి.

## విద్యా సంస్థల ఆధునీకరణ

పాఠశాలల్లో ఆధునిక వసతులు:నిర్వహణ నిధులు & సదుపాయాల మెరుగుదల: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు ₹100 కోట్లు విడుదల. స్కూల్స్‌లో సదుపాయాలు మెరుగుపరుస్తూ, ₹61.34 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నారు.

కోడింగ్ పాఠాలు: ప్రభుత్వ బడుల్లో 'అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీర్' సహకారంతో కోడింగ్ పాఠాలు ప్రారంభించారు.

డిజిటల్ విద్యా సాధనాలు: ఇన్ఫోసిస్ సహకారంతో 'ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్' ద్వారా విద్యార్థుల చెంతకు ఆధునిక సాంకేతికతను తీసుకెళ్తున్నారు.

ఇంటర్నెట్ & పాఠ్యాంశాల మార్పులు: అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఇంటర్నెట్ తప్పనిసరి. బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాల్లో మార్పులు చేస్తోంది విద్యా శాఖ.

కేజీబీవీలకు ప్రహరీలు: కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలకు (కేజీబీవీలు) డిసెంబర్ 2025లోగా ప్రహరీలు నిర్మించనున్నారు.





## గురుకులాలు & కళాశాలలు:

పెదబయలు, అరకు లోయలో ఏకలవ్య పాఠశాలలు ప్రారంభమయ్యాయి.

బీసీ గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నారు.

8 కేంద్రీయ విద్యాలయాల ద్వారా 7,680 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనున్నారు.

53 ప్రైవేట్ కొత్త జూనియర్ కాలేజీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

విద్యా పాలన & ఆరోగ్య మౌలిక వసతులు

ఉన్నత విద్యా ప్రమాణాల పర్యవేక్షణకు రాష్ట్రంలో ఉన్నత విద్యా కమిషనరేట్ ఏర్పాటు చేయనున్నారు.

విద్యా నైపుణ్యాలు పెంచేందుకు సింఘానియా ట్రస్టుతో ఒప్పందం కుదిరింది.

ఒక టీచర్‌తో ఆదర్శ పాఠశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను విద్యా రంగంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా, ప్రభుత్వం మౌలిక సదుపాయల అభివృద్ధి, నూతన బోధనా పద్ధతులు, సాంకేతికతను జోడించడం ద్వారా భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తోంది.

29

# వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి ప్యాకేజీలు

ఆంధ్రప్రదేశ్లో సమగ్రాభివృద్ధి లక్ష్యంగా, వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

## ఆర్థిక కేటాయింపులు & ప్రత్యేక ప్యాకేజీలు:

- వెనుకబడిన జిల్లాలకు 2025 సంవత్సరానికి గాను కేంద్రం నుండి ₹350 కోట్లు విడుదల చేయబడ్డాయి, ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 జిల్లాలతోపాటు అదనంగా ప్రకాశం జిల్లాను చేర్చారు.
- కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా ₹50 వేల కోట్లు, గత ఏడాది కంటే ₹5,776 కోట్లు ఎక్కువ.
- రాష్ట్రానికి స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కింద ₹1,500 కోట్ల కేంద్ర నిధులు విడుదల.
- రాష్ట్రానికి ₹1,036 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ కేంద్ర నిధులు.
- కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ కి ₹7,002 కోట్ల వాటా విడుదల.
- 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 77 పథకాలను పునరుద్ధరించాం.



## పారిశ్రామిక & మౌలిక సదుపాయల అభివృద్ధి:

- కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు ₹25 వేల కోట్ల పెట్టుబడులు, 75 వేల మందికి ఉపాధికి కేంద్రం నుంచి ఆమోదం పొందడమైంది.
- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ₹2,786 కోట్లు, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ₹2,137 కోట్లు ఖర్చుకు కేంద్రం ఆమోదం.
- కొప్పర్తి పారిశ్రామికవాడలో సౌండ్ సిస్టమ్ తయారీ, టీవీల తయారీ, గార్మెంట్స్ ఎక్స్ పోర్ట్స్ రంగాల్లో పలు సంస్థల ఏర్పాటు ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు.
- ₹55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు రెండున్నరేళ్లలో పూర్తి చేయడానికి కేంద్రం అనుమతి పొందింది.
- విశాఖ రైల్వే జోన్‌కు భూమి పూజ జరగగా, రెండు సంవత్సరాలలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. విశాఖ రైల్వే జోన్ కు మడపర్లోవలో 52 ఎకరాలు కేటాయింపు.
- విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల విస్తరణ, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు 71 శాతం పూర్తి.
- జిల్లాకు ఒకటి చొప్పున గోశాలలు నిర్మాణం చేపట్టడానికి అనుమతులు మంజూరు.



## పర్యావరణం & గిరిజన ప్రాంతాలు:

రాష్ట్రంలో రెండో బయో స్పియర్ పార్క్‌కు కేంద్రం ఆమోదం.

₹1,200 కోట్లతో 1,962 మారుమూలన ఉన్న గిరిజన ప్రాంతాలకు రోడ్లు మంజూరు.

గిరిజన గ్రామాల్లో డోలి కష్టాలు వీడేలా ఆర్టికల్ 275 కింద కేంద్రం ₹154 కోట్లు ఒకే దఫాలో మంజూరు చేసింది.

30

# విభజన హామీలు కేంద్ర బకాయిల సాధన







- ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 జిల్లాలతోపాటు అదనంగా ప్రకాశం జిల్లాకు ప్రత్యేకప్యాకేజీ సాధించడమైంది.
- తెలంగాణ నుంచి రూ.2,500 కోట్లు బకాయిలు తేవడమైంది.
- కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.50 వేల కోట్లు. గత ఏడాది కంటే రూ.5,776 కోట్లు ఎక్కువ
- పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్
- తెలంగాణా ఖాతా నుంచి ఏపికి రావాల్సిన రూ.2,547 కోట్లు విడుదల

31

# ఐటీ & డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో సమాచార సాంకేతిక (ఐటీ) మరియు డిజిటల్ రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. నూతన సాంకేతికతలను ప్రోత్సహిస్తూ, పెట్టుబడులను ఆకర్షిస్తూ, యువతకు ఉద్యోగావకాశాలను సృష్టిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మౌలిక వసతులను విస్తరిస్తోంది.

డేటా సెంటర్లు, క్లౌడ్ రీజియన్ల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ పాలసీలను ప్రకటించింది





ం కంప్యూటింగ్ వ్యవస్థల ఏర్పాట్లను
మరావతిని క్వాంటం, ఏఐ
జెన్స్) హబ్‌గా, విశాఖపట్నంను
ివృద్ధి చేస్తూ, డేటా సైన్స్‌లో పెద్ద
ులను ప్రవేశ పెడుతున్నారు.



32

# విశాఖ రైల్వే జోన్ & స్టీల్ ప్లాంట్ పరిరక్షణ

ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత కీలకమైన విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాధించిన విజయాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.




విశాఖ రైల్వే జోన్‌కు భూమి పూజ జరిగింది.
రెండు సంవత్సరాలలో విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.
విశాఖ రైల్వే జోన్‌కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయించారు.
వీటితో పాటు ₹70 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వేగంగా అమలుకు అనుమతులు పొందడమైంది. రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ₹9,151 కోట్ల భారీ కేటాయింపులు జరిగాయి.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ

విశాఖ స్టీలు ప్రైవేటీకరణ కాకుండా రక్షించడమైంది.
విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించబోమని కేంద్రమంత్రి కుమారస్వామితో ప్రకటన చేయించారు.
విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక సాయంగా ₹11,440 కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
విశాఖ స్టీల్‌కు కేంద్ర బడ్జెట్‌లో ₹3,295 కోట్లు కేటాయించారు.



33

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు వారి జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది. ఈ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అనేక ప్రాజెక్టులను చేపట్టింది.

## రహదారుల సౌకర్యాల విస్తరణ

రూ.1,200 కోట్లతో 1,962 మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు మంజూరు చేయబడ్డాయి.



## గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు

గిరిజన గ్రామాల్లో డోలి కష్టాలు వీడేలా ఆర్టికల్ 275 కింద కేంద్రం రూ.154 కోట్లు ఒకే దఫాలో మంజూరు చేసింది. ఇది మునుపెన్నడూ లేని విధంగా ఒక చారిత్రక నిర్ణయం.
మన్యం జిల్లాలో కంటైనర్ ఆస్పత్రి ఏర్పాటు చేయబడింది.



## విద్యా రంగంలో అభివృద్ధి

పెదబయలు, అరకు లోయలో ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం.
రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్
గిరిజిన ప్రాంతాల్లో కాఫీతోపాటు, ఇతర వాణిజ్య పంటలు పెంచడం కోసం ప్రణాళికలు, అమలుకు ఆదేశాలు.

గిరిజిన ప్రాంతాల్లో కాఫీతోపాటు, ఇతర వాణిజ్య పంటలు పెంచడం కోసం ప్రణాళికలు, అమలుకు ఆదేశాలు.

# 34 పట్టణాభివృద్ధి & స్మార్ట్ సిటీల నిర్మాణం

- అమరావతి పనులు మొదలయ్యాయి.
- విజయవాడ మెట్రో తొలిదశకు ₹11,009 కోట్ల నిధులు విడుదలయ్యాయి.
- విశాఖ మెట్రోలో మొదటి విడతకు ₹11,498 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి.
- అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు.
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు ₹11,490 కోట్లు కేటాయింపు.
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖకు ₹13,862 కోట్ల రూపాయలు కేటాయించారు.
- మున్సిపాలిటీల అభివృద్ధి, పెండింగ్ పనుల నిర్వహణకు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ₹12.30 కోట్లు విడుదలయ్యాయి.
- నెల్లూరు నగరపాలక సంస్థలో అసంపూర్తిగా ఉన్న పనుల అభివృద్ధికి ₹165 కోట్ల రుణం విడుదల.
- మున్సిపాలిటీలో ₹5 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు.
- అమృత్ 2.0 కింద జలవనరుల పునరుద్ధరణ, మురుగునీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించుకోవడం, వర్షపు నీటి సంరక్షణతో పాటు ప్రజలందరికీ సురక్షిత నీటిని సరఫరా చేయాలని నిర్ణయం.
- అన్ని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, అత్యవసర సేవలకు సేవాస్థాయి ప్రణాళికలు

**చెత్త పన్ను రద్దు చేసి, గత ప్రభుత్వం వదిలేసిన 83 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశాం.**

**ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన గృహనిర్మాణ వసతులను కల్పించడానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ, ఆధునిక వసతులను ప్రజలకు చేరువ చేస్తోంది.**

# గృహనిర్మాణం & పారిశుధ్యం

పీఎంఏవై 2.0 కింద మార్చి 2025 నాటికి రాష్ట్రంలో 5 లక్షల ఇళ్లు కేంద్రం మంజూరు చేసింది.

ఎన్టీఆర్ గృహాల పెండింగ్‌పై సర్వే పూర్తయింది. ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే 1.20 లక్షల పెండింగ్ ఇళ్లు పూర్తి చేశారు.

పేదల ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన నాలుగు గుత్తేదారు సంస్థలపై విజిలెన్స్ విచారణ.

జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో 100 మహిళా వసతి గృహాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం.

70 శాతం గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించడం జరుగుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా 7,559 ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.



# రహదారులు & రవాణా వసతులు

అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి ప్రక్రియ ప్రారంభం.

భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు 71 శాతం పూర్తి.

విజయవాడ నుంచి ముంబైకి డైలీ ఫ్లైట్. 46% ప్రయాణికుల సంఖ్య పెరుగుదల. నిత్యం విమానాలతో రద్దీగా మారిన గన్నవరం ఎయిర్‌పోర్టు.

తిరుపతి నుండి ఢిల్లీకి మొదటి విమానాన్ని, విశాఖ ఎయిర్ పోర్టులో డీజీ సేవలను ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

# సహజ వనరులు, పర్యావరణాన్ని పరిరక్షించడానికి తీసుకున్న చర్యలు



ఉచిత ఇసుక విధానాన్ని తిరిగి అమలులోకి తెచ్చి, ఇసుక కొరతను, ధరల అస్థిరతను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇసుక కొనుగోలును ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా సులభతరం చేసింది. ఇసుక లభ్యత, స్టాక్ పాయింట్ల వివరాలను గనుల శాఖ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచి, లోడింగ్, రవాణా ఛార్జీలను జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని కమిటీలు నిర్ణయించడం ద్వారా ధరల్లో పారదర్శకతను తీసుకు వచ్చారు. అక్రమ రవాణాను అరికట్టడానికి జీపీఎస్ ట్రాకింగ్ను తప్పనిసరి చేశారు, కఠినమైన జరిమానాలు, వాహనాల సీజ్ వంటి చర్యలను అమలు చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా, అక్రమ ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తోంది. రిజర్వాయర్లు, చెరువుల పూడికతీత పనులను చేపట్టి, ఇసుక లభ్యతను పెంచడంతో పాటు, నిల్వ సామర్థ్యాన్ని వృద్ధి చేస్తూ, భూగర్భ జలాల రీఛార్జ్‌కు తోడ్పడుతోంది. నదులలో ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తప్పనిసరి చేసి, అదుపు తప్పకుండా చూస్తోంది. ఈ సమగ్ర విధానం ద్వారా నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.



# పర్యాటక & ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ పురోగతి

ఆంధ్రప్రదేశ్ తన అపారమైన ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైభవం, మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని వెలుగులోకి తీసుకువస్తూ, పర్యాటక రంగాన్ని కీలక ఆర్థిక చోదక శక్తిగా మార్చడానికి వ్యూహాత్మక చర్యలను దూకుడుగా చేపడుతోంది. ఈ రంగం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతూ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. పర్యాటక, ఆతిథ్య రంగాలకు "పరిశ్రమ హోదా" కల్పించడం ఈ రంగం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది. 2029 నాటికి స్థూల రాష్ట్ర విలువ జోడింపులో (ఘ్వా) పర్యాటక వాటాను, ఉపాధిలో వాటాను గణనీయంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే అంతిమ లక్ష్యం.



## విస్తృత ప్రణాళికలు, సాధించిన ప్రగతి

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక సదుపాయాలు, సేవలను గణనీయంగా మెరుగుపరచడానికి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించింది. ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సాంప్రదాయ తీర్థయాత్రలకు మించి, బీచ్ & తీరప్రాంత పర్యాటకం, ఆరోగ్యం & వెల్‌నెస్ పర్యాటకం, ఫిల్మ్ టూరిజం, సీప్లేన్ టూరిజం, ఎకో-టూరిజం, గ్రామీణ పర్యాటకం వంటి విభిన్న ప్రణాళికలను అమలు చేస్తున్నారు. పటిష్టమైన పాలన, సింగిల్-విండో క్లియరెన్స్ వ్యవస్థల ఏర్పాటుతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దేశంలోనే అత్యధికంగా ఏటా 21 కోట్ల మంది పర్యాటకులతో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. అనేక కొత్త పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అదనంగా, దేవాలయాల ఆధునీకరణ, భక్తులకు మెరుగైన వసతులు, సాంకేతికత వినియోగంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని సులభతరం చేస్తున్నారు. రాష్ట్రంలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలు కొత్త వెలుగులు సంతరించుకుంటున్నాయి.

# క్రీడారంగ మౌలిక వసతులు & అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయిలో క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రాలలో క్రీడా వికాస కేంద్రాలను, జిల్లా కేంద్రాలలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలను నెలకొల్పుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కొత్తగా మరో 14 జిల్లాల్లో క్రీడా ప్రాధికార సంస్థలను ప్రారంభించనున్నారు. కృష్ణా తీరంలో ఒక భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణంలో ఉంది, ఇందులో పెద్ద క్రికెట్ స్టేడియం కూడా ఉంటుంది. క్రీడారంగ అభివృద్ధికి నిధులు కేటాయించారు.









# పరిపాలన

38

# భూమి హక్కుల భద్రత & రెవెన్యూ సంస్కరణలు

## రైతు భూమికి రక్షణ

రాష్ట్రంలోని రైతుల భూములకు ఉరితాడు బిగించేలా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు -2022 ను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేయడం జరిగింది. అదేవిధంగా * బడుగుల భూములకు భరోసా ఇచ్చేలా కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రొబేషన్ యాక్టు-2024ను తీసుకువచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

**కబ్జాదారుల నుంచి భూములకు రక్షణ**
**భూ కబ్జాలకు పాల్పడితే 14 ఏళ్ల జైలు శిక్ష**

- మదనపల్లె, భోగాపురం, విశాఖ భూకబ్జాలపై పబ్లిక్ హియరింగ్
- **రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు**
- స్కాన్ చేస్తే భూమి సరిహద్దులు, లొకేషన్ వచ్చేలా క్యూ ఆర్ కోడ్ తో పాస్ పుస్తకాలు
- **భూముల రీ సర్వే నిలిపివేత**
- **నాలా, లేఅవుట్ అప్రూవల్, స్టాంప్, రిజిస్ట్రేషన్** ఛార్జీలకు మినహాయింపు
- ఆధార్ ఆధారిత అధికారిక భూమి డేటా



39

# మద్యం విధానం, నియంత్రణ & దశలవారీ నిషేధం

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతన మద్యం విధానం తీసుకువచ్చింది. గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా నాణ్యత లేని మద్యం విక్రయించడమే కాకుండా, అధిక ధరలతో ప్రజలను పిండేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చౌక ధరకు బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం 2024 అక్టోబరులో కొత్త పాలసీ తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రజలకు నాణ్యమైన మద్యం అందుబాటులోకి రావడంతోపాటు ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగింది.

| | | |
|---|---|---|
| తక్కువ ధరకే నాణమైన మద్యం | మద్యం నూతన విధానం వల్ల 3,396 షాపులు.. కల్లుగీత కార్మికులకు 340 షాపులు | ఎన్ ఫోర్స్మెంట్ బ్యూరో(సెబ్) రద్దు, ఆ స్థానంలో అబార్కి శాఖ పునరుద్ధరణ |
| బెల్టూ షాపు నిర్వహిస్తే రూ.5 లక్ష జరిమానా | మద్యం ధరలు రూ.50 నుంచి రూ.200 వరకు తగ్గింపు | లైసెన్సీల కమీషన్ మొత్తం 10 నుంచి 14 శాతానికి పెంపు |



40

# మాదకద్రవ్యాల నివారణ & సమగ్ర నియంత్రణ

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బహుముఖ వ్యూహంతో గంజాయిపై ఉక్కుపాదం మోపుతోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమష్టి కృషితో గంజాయి సాగు దశలోనే అడ్డుకట్ట వేయడం జరిగింది. మన్యం గ్రామాల్లో వేల ఎకరాల్లోని గంజాయి సాగును పటిష్ట నిఘాతో పరిమితం అయ్యేలా కూటమి సర్కారు గట్టి చర్యలు తీసుకుంది. గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్, పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే ఈ మార్పు సాధ్యమైంది. గంజాయి ఉనికిని గుర్తించేందుకు డ్రోన్ టెక్నాలజీ వాడటంతో మంచి ఫలితాలు వచ్చాయి.

- గంజాయి, డ్రగ్స్ నివారణకు ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు
- APNTF (ఏపీ యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్) సంసిద్ధం
- 'ఆపరేషన్ గరుడ' ద్వారా యాక్షన్ ప్లాన్
- గంజాయి కేసుల్లో నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్ష
- డ్రగ్స్ కేసుల్లో నిందితులకు సంక్షేమ పథకాలు రద్దు & ఆస్తుల జప్తు
- 3,172 శిక్షణ కేంద్రాల ద్వారా విద్యార్థులకు అవగాహన
- క్లౌడ్ పెట్రోలింగ్ ద్వారా గంజాయి, డ్రగ్స్ నియంత్రణ



# వాట్సాప్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

## వాట్సాప్ లో 400 రకాల ప్రభుత్వ సేవలు

సాంకేతికను వినియోగించి ప్రభుత్వానికి మెరుగైన పాలన అందించడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారెకే సాధ్యమని మరో సారి నిరూపించింది 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెర్స్. గతంలో ఈ-సేవ కేంద్రాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తన 4.0 పాలనలో వాట్సాప్ గవర్నెర్స్ ను తీసుకువచ్చారు. ప్రస్తుతం వాట్సాప్ ద్వారా 350 రకాల సేవలు అందజేస్తున్నారు. దశలవారీగా 500 రకాల సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. గతంలో రోజులు తరబడి, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగితే కానీ లభించని సర్టిఫికెట్లు ఇప్పుడు వాట్సాప్ లో క్షణాల్లోనే ప్రజలకు అందుతున్నాయి.

## దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెర్స్




- మన మిత్ర - 9552300009
- 161 సేవలతో ఆరంభం
- ప్రస్తుతం అందుతున్న సేవలు - 350
- హాయ్ అని మెసేజ్ చేయండి - పారదర్శక సేవలను వినియోగించుకోండి
- WhatsApp ద్వారా ఇంటర్ & పదవ తరగతి హాల్ టికెట్లు, ఫలితాలు

42

# శాంతిభద్రతల పరిరక్షణ & సామాజిక సుస్థిరత

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఏడాది పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయి. హత్యలు, అత్యాచార కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మచ్చుమర్రి గ్యాంగ్ రేప్, మాచర్లలోని జంట హత్య కేసు, ఇలా నేరం ఎక్కడ జరిగినా తక్షణమే పోలీసులు స్పందించి, వీలైనంత తొందరగా నేరస్తులను పట్టుకునేలా ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తోంది. చట్టం తన పని తాను చేసుకునేలా కూటమి ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది.

- మహిళలకు రక్షణగా **164 శక్తి టీమ్‌లు**
- ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంతో పాటు ట్రాఫిక్ & ఇసుక అక్రమాలపై క్లౌడ్ పర్యవేక్షణ
- 'ఈగల్' కమిటీ ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ
- సోషల్ మీడియా సైకోల భరతం పట్టేలా ప్రత్యేక చట్టం
- మహిళల భద్రత కోసం 300 హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు



43

# ఆర్థిక పారదర్శకత & అవినీతి రహిత పాలన

గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ, భవిష్యత్తులో పునరావృతం కాకుండా.. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రక్షాళన చర్యలు చేపట్టారు. ప్రధానంగా ప్రభుత్వ వ్యవహారాల్లో అవినీతికి చోటు లేకుండా ఏసీబీ, సీఐడీ పోలీసు విభాగాలతో పర్యవేక్షించడం జరుగుతోంది. లిక్కర్, మైనింగ్ కుంభకోణాలతో పాటు బెదిరింపులు, వసూళ్లపైనా విజిలెన్స్ విచారణ చేపట్టి నిందితులపై చర్యలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

- ACB సీఐడీ కేసులు ప్రత్యేక కోర్టుల్లో విచారణ
- 'ఆడుదాం ఆంధ్ర' స్కాం, మద్యం స్కాం, మైనింగ్ స్కాంపై ఏసీబీ, సిట్ విచారణ
- అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని తొలగింపు



44

# స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం

## స్థానిక సంస్థలకు వెన్నుదన్ను

గ్రామ పంచాయతీలు, మున్సిపల్, నగర పాలిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఐదేళ్లలో ఆర్థిక సంఘం నిధులు లేక స్థానిక పాలన అస్తవ్యస్తంగా మారింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు బాధ్యతలు చేపట్టిన నుంచి స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలు, మున్సిపాలిటీల అకౌంట్లకే జమ చేశారు. అంతేకాకుండా పల్లె పండుగ అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టారు.

- స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నా పోటీ చేసేందుకు అర్హత
- **గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థాలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు**
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిలో అవకతవకలను నియంత్రించేందుకు స్వర్ణ పంచాయతీ ప్రత్యేక పోర్టల్
- కేంద్రీకృత విధానం నుంచి వేరు చేసి బిల్లులు చెల్లించేలా మున్సిపాలిటీలకు అధికారం
- **15,948 గ్రామాలను** ఓడిఎఫ్ ప్లస్ గా ప్రకటించాం.
- ప్రతి 3వ శనివారం **"స్వచ్ఛాంధ్ర దినోత్సవం"**
- 2027లో జాతీయ **క్రీడలతోపాటు ఖేలో ఇండియా**
- **ఆగస్టు 23న ఒకేసారి 13,326 పంచాయతీల్లో స్వర్ణ గ్రామసభలతో వరల్డ్ రికార్డ్ నమోదు.**
- **రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు**
- గత ప్రభుత్వం బకాయిలు రూ.2,081కోట్లు విడుదల



45

# పాఠశాల విద్యలో సంస్కరణలు & ప్రమాణాల పెంపు

## 117 జీవో రద్దు - మెగా పీటీఎం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖలో అనేక సంస్కరణలు అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా దేశంలోనే ఎన్నడూ, ఎక్కడా జరగని విధంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసినట్లైంది. గౌరవ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ గారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యాబోధనలో రాజకీయ జోక్యం లేకుండా నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల విద్యను రెండు ముక్కలు చేసిన జీవో 117 రద్దు చేశారు.

## పాఠశాల విద్యాశాఖలో తీసుకున్న ఇతర నిర్ణయాలు

- విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి SSC బోర్డులోనే పరీక్షలు రాసేలా సీబీఎస్ఈ విద్యార్థులకు వెసులబాటు
- మరుగుదొడ్ల ఫోటోలు ఉపాధ్యాయులు తీసి యాప్ ద్వారా పంపాలనే.. గత ప్రభుత్వ ఆదేశాలు రద్దు.
- విద్యాలయాల్లోని రాజకీయ జోక్యం నిషేధిస్తూ మంత్రి లోకేష్ ఆదేశాలు
- ఆధార్ తో స్టూడెంట్స్ సర్టిఫికెట్స్ అనుసంధానం
- వెనుకబడిన 5 మండలాలలో బాలికా విద్యావిధానంపై ప్రత్యేక కార్యాచరణ
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆరు బడుల విధానం రద్దు
- 3,4,5 తరగతుల విలీనం నిలిపివేత
- వచ్చే విద్య సంవత్సరం నుంచి ఇంటర్ విద్యలో సీబీఎస్ఈ, NCERT బోధనా విధానం
- "SALT" ద్వారా టీచర్స్ కి శిక్షణ
- పాఠశాల విద్యలో సెమిస్టర్ విధానం
- శనివారం 'నో బ్యాగ్ డే
- పాఠశాలల్లో వాటర్ బెల్



- ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్, మానసిక ఆరోగ్య కౌన్సెలర్లు
- రాష్ట్రంలో 9వర్సిటీలకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఉన్నత విద్యావంతులను ఉప కులపతులుగా నియామకం
- సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ సిలబస్‌తో ఇంటర్ విద్యా బోధన
- ఏప్రిల్ నుంచే ఇంటర్ క్లాసులు ప్రారంభం
- నాలుగేళ్ల డిగ్రీ చదివిన వారికి ఏడాది మాత్రమే బీఈడీ కోర్సు
- ప్రభుత్వ పాఠశాలల్లో 'యాక్టివ్ ఆంధ్ర' - బడిలో రోజుకో గంట ఆటలు
- టెన్త్ పరీక్షల్లో పొరపాట్లు జరిగితే క్రిమినల్ కేసులు
- చరిత్రలో తొలిసారిగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా
- ఇంటర్మీడియట్‌లో మొదటిసారిగా ఒక్క మార్కు ప్రశ్నలు
- వచ్చే ఏడాది నుంచి డిగ్రీలో రెండు మేజర్ సబ్జెక్టుల విధానం
- ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు
- ఇంటర్లో ప్రభుత్వ టాపర్లకు సన్మానం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు డీఎస్సీలో 40 శాతం మార్కులతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- మదనపల్లె డిగ్రీ కాలేజీ సిబ్బందికి 23 నెలలుగా బకాయిపడ్డ జీతాలు విడుదల
- సర్టిఫికెట్ల జారీలో అవకతవకలకు అస్కారం లేకుండా యాప్
- ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 % నుంచి 3 % కి పెంపు
- ఆంధ్రప్రదేశ్ వేదికగా అంతర్జాతీయ, జాతీయ ఆటలు, కార్పొరేట్ లీగ్స్, యోగా పోటీలు, వాక్‌థాన్, మార్‌థాన్ పోటీలు





46

# ఉన్నత విద్యలో నాణ్యత, నైపుణ్యాభివృద్ధి

రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి లభించేలా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యంగా చదువుతోపాటు నైపుణ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో నైపుణ్య శిక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించింది.

## ఉన్నత విద్య విధానంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు

- ఒకే చట్టం కిందకు విశ్వ విద్యాలయాలు
- రాష్ట్రవ్యాప్తంగా 35 వైద్య కళాశాలల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్
- 2025-26 నుంచి ఇంటర్ విద్యా విధానం మార్పు
- "SKILL CENSUS" పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మంగళగిరి
- గత ప్రభుత్వం బకాయి పెట్టిన గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్ లకు 178.5 కోట్లు విడుదల
- ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులకు శ్రీకారం
- రెగ్యులర్ ఇంటర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లోనూ సంస్కరణలు
- రాత్రిపూట పాలిటెక్నిక్ కోర్సులకు అనుమతులు
- అన్ని కేటగిరీల్లో పనిచేసేలా టీచర్ల బదిలీల చట్టం
- ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ
- ప్రత్యేక అవసరాల విద్యార్థులకు పాస్ మార్కులు తగ్గింపు
- పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం ఒక్కో ప్రాంతానికి.. ఒక్కో మెనూ!
- వంట కార్మికులకు ఊరట కల్పిస్తూ మధ్యాహ్న భోజన ధరలు పెంపు
- పాఠశాల విద్యలోని ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో విలీనం
- పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఇంటర్మీడియట్‌లో అంతర్గత మార్కుల విధానం
- వచ్చే ఏడాది నుంచి ఐదు రకాల పాఠశాలల నిర్వహణ
- లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ.75 కోట్లు
- ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువు పదేళ్లకు పెంపు
- డిగ్రీ కళాశాలలకు ఐదేళ్లకోసారి అనుబంధ గుర్తింపు
- హాస్టళ్లు, మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం
- 30 రోజుల్లో తెలుగు రీడింగ్ ఛాలెంజ్ - రెండు పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- వాట్సప్‌లో ఏపీ ఇంటర్ మరియు పదవ తరగతి హాల్‌టికెట్లు, ఫలితాలు

47

# ప్రజా పాలనలో పౌర సేవలు సులభతరం

## ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా వినతుల స్వీకరణ

రాష్ట్రంలో ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం ఏడాదిగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏడాది పాలనలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నారు. ప్రతి శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల వినతులను స్వీకరిస్తున్నారు. అదేవిధంగా గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గౌరవ మంత్రివర్యులు నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లోనూ తీసుకుంటున్న వినతులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోంది.

**50,000**
ఫిర్యాదుల స్వీకరణ

ప్రజల ఫిర్యాదులు స్వీకరించేలా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు

IVRS ద్వారా ఫిర్యాదులు & ఫీడ్‌బ్యాక్



48

# పోలీసు వ్యవస్థ ఆధునీకరణ & బలోపేతం

పోలీసు వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనేక చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి దుండగులు సైబర్ నేరాలకు పాల్పడుతుండటంతో వాటి బారి నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రతి జిల్లాలోనూ సైబర్ పోలీసు స్టేషన్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. నూతన వాహనాలు, అధునాతన పరికరాల కొనుగోలుకు, మౌలిక వసతుల కల్పనకు పోలీసు బలగాల ఆధునీకరణకు రూ.62 కోట్ల రూపాయల విడుదల చేశారు. 65% ప్రత్యక్ష నియామకాలు ద్వారా ఎస్సై పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు.

| | |
|---|---|
| **రూ.8,495 కోట్లు** బడ్జెట్ కేటాయింపు | వాహనాలు & ఆధునిక పరికరాలకు **రూ.62 కోట్లు** |
| **రెండు కొత్త** శిక్షణ కేంద్రాలు | డ్రోన్ల ద్వారా క్రౌడ్ పెట్రోలింగ్ & ఆధునిక విధానాలు |



# విపత్తు నిర్వహణ సామర్థ్యం పెంపు

విపత్తుల నిర్వహణలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సామర్థ్యం ఎన్నోసార్లు రాష్ట్ర ప్రజలు చూశారు. 1996లో గోదావరి వరదల నుంచి గత ఏడాది విజయవాడను అతలాకుతలం చేసిన బుడమేరు ముంపు వరకు విపత్తులను ఎదుర్కోవడంలో ఆయనకు మరెవరూ సాటిరారనే చెప్పాలి. 75 ఏళ్ల వయసులో నవ యువకుడిలా విజయవాడ వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు కఠోరంగా శ్రమించారు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు. అర్ధరాత్రి, అపరాత్రి అన్న తేడా లేకుండా 4-5 అడుగుల వరదనీటిలో నిల్చొని రెస్క్యూ కార్యకలాపాలను పర్యవేక్షించారు. NDRF సిబ్బందిని సమన్వయం చేసి, ట్రాక్టర్లు, బోట్లను ఉపయోగించి ప్రజలను రక్షించారు. గౌరవ హోంమంత్రి అమిత్ షా గారిని సంప్రదించి పంజాబ్ నుంచి బోట్లను ఎయిర్‌లిఫ్ట్ చేయించటం మన ప్రియతమ ముఖ్యమంత్రి ప్రత్యేకత. 15 లక్షల ఫుడ్ పాకెట్స్, 30 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడమైనది. తొలిసారిగా డ్రోన్లను ఉపయోగించి ఆహారం పంపిణీ చేసింది మన ప్రభుత్వం. హెలికాప్టర్లతో బాధితులను ఆదుకున్నారు..

## విజయవాడ వరద బాధితులకు ప్రభుత్వ సాయం :

ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, కిలో చక్కెర, లీటర్ పామాయిల్, బిస్కెట్లు 10 రోజుల్లో 1.14 కోట్ల వాటర్ బాటిల్స్, 1.12 కోట్లు, పాల పాకెట్లు 35 లక్షలు, బిస్కెట్ పాకెట్స్ 46 లక్షలు, కోడిగుడ్లు 4 లక్షలు, కూరగాయలు 3,385 క్వింటాళ్లు పంపిణీ వరదల్లో చనిపోయిన వారి కుటుంబాల ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు



- వరదల్లో ఫిషింగ్ బోట్లకు నెట్ దెబ్బతిని పాక్షికంగా ధ్వంసమైతే రూ.9 వేలు, పూర్తి ధ్వంసమైతే రూ.20 వేలు ఆర్థిక సాయం
- ఫిషింగ్ బోట్ల (మోటార్)కు నెట్ దెబ్బతిని పూర్తి ధ్వంసమైతే రూ.25 వేలు ఆర్థిక సాయం
- వరదల్లో పంట నష్టం ఎకరాకు రూ.2 వేల నుండి రూ.10 వేలకు పెంపు
- 2024లో వరదలు, తుఫాన్ల వల్ల పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.25,000 ఇన్‌పుట్ సబ్సిడీ
- 2025లో అకాల వర్షాల వల్ల హార్టికల్చర్ పంట నష్టానికి హెక్టారుకు రూ.1,10,000 (రూ.35,000 సబ్సిడీ + రూ.75,000 పునర్వ్యవసాయ సాయం)

50

# వ్యవసాయ రంగ సంస్కరణలు & ఆధునీకరణ

## పండగలా వ్యవసాయం

అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లోకి మార్చి రైతుకు లాభాలు తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతు బిడ్డన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే దిశగా రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. బిందు, తుంపర సేద్యానికి భారీగా సబ్సిడీలు అందిస్తోంది. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా మార్చేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటుంది. ఉత్తర కోస్తా, డెల్టా జిల్లాల్లో కూడా ప్రణాళికబద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది.

- వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ రూ.48,341.14 కోట్లు
- నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు
- మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217, 144 జీవోల రద్దు
- రాజధాని రైతులకు కౌలు మరో 5 ఏళ్ల పొడిగింపు
- ఒక్క ఫోన్ కాల్ తో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- పసిఫిక్ సముద్రం నుంచే తల్లి రొయ్యలు.. లోకేష్ ఆదేశాలతో ఫిషరీష్ కమీషనర్ చర్చలు
- వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు సాగుదారుల హక్కు చట్టం -2024
- రాష్ట్రవ్యాప్తంగా 1.44 లక్షల మంది రైతులకు పంట నష్ట పరిహారం రూ.159.2 కోట్లు
- ప్రతి మండలంలో రూ.8 కోట్లతో రెయిన్ గేజ్ ల ఏర్పాటు
- ఉద్యానశాఖ చరిత్రలోనే అత్యధికంగా బడ్జెట్ లో రూ.3,469.47 కోట్ల కేటాయింపు
- వ్యవసాయ యాంత్రీకరణకు రూ.187.68 కోట్లు కేటాయింపు
- ధాన్యం రైతుల కోసం ప్రత్యేక వాట్సాప్ నెంబర్ : 73373-59375
- సహకార శాఖకు రూ.308.26 కోట్ల బడ్జెట్
- ఆక్వా ఉత్పత్తికి రూ.1.5 పైసా/యూనిట్ చొప్పున విద్యుత్ సరఫరా
- ఏనుగుల నుంచి పంట నష్టం నివారణకు కర్నాటక నుంచి 6 కుంకీ ఏనుగులు
- దివి ప్రాంత ప్రజల జీవనాడి పులిగడ్డ అక్విడెక్టు పరిరక్షణకు రూ. 10 కోట్లు
- నీరు చెట్టు కింద రూ.259 కోట్ల విడుదలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- పులిగడ్డ అక్విడెక్టు పరిరక్షణకు రూ. 110 కోట్లు విడుదల





# ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కొత్తగా ఆరు పాలసీలను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎమ్ఈ ఎంటర్‌ప్యూనర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ఏపీ ఎలక్ట్రానిక్ పాలసీ 4.0, ఏపీ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ 4.0, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ 4.0 పాలసీలను రూపొందించారు. ఈ ఆరు సరికొత్త విధానాలు రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా నిలవనున్నాయి. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త పాలసీలను రూపొందించింది.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లాలకు రాజమండ్రి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విజయవాడ, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుకు తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలుకు సంబంధించి అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు అవుతాయి. ప్రధాన కేంద్రం అమరావతిలో ఉంటుంది.



# సంక్షేమ పథకాల అమలులో జవాబుదారీతనం (సుపరిపాలన- విజన్ 2047)

## ఏడాదిగా సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా మలి అడుగు

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి 4.0 ప్రభుత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా మలి అడుగు పడింది. ఐదేళ్ల విధ్వంసం అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వ్యవస్థలను సరిచేస్తూనే రాష్ట్రాన్ని గాడిన పెట్టే బాధ్యతలను భుజానికెత్తుకున్నారు. అహర్నిశలు శ్రమిస్తూ పాలనలో అనేక సంస్కరణలు చేపట్టారు. ఇందులో ప్రధానమైనది వాట్సాప్ గవర్నెర్స్. గౌరవ మంత్రివర్యులు నారా లోకేశ్ సారథ్యంలో ఐటీ మంత్రిత్వశాఖ సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వాట్సాప్ గవర్నర్స్ ను మన మంచి ప్రభుత్వం తీసుకువచ్చింది. 161 రకాల సేవలతో ప్రారంభమైన వాట్సాప్ గవర్నెన్స్ లో ప్రస్తుతం 350 రకాలు పనులు జరుగుతున్నాయి. ఈ సేవలను 500 కు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. అదేవిధంగా రాష్టంలో మరింతగా సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్ర విజన్ -2047

సమైక్య రాష్ట్రాన్ని విజన్ 2020తో అభివృద్ధి పథాన నడిపన మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 4.0 ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర సాధనకు కంకణం కట్టుకున్నారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చిన పిలుపుతో వికసిత్ భారత్ 2047 స్ఫూర్తితో స్వర్ణాంధ్ర విజన్ 2047కు రూపకల్పన చేశారు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. రాష్టంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంతోపాటు వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. 308 లక్షల కోట్ల రాష్ట స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశారు. ప్రతి ఏటా 15 శాతం వృద్ధి రేటుతో 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ తయారు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం వృద్ధి రేటు సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మొత్తంగా జీఎస్డీపీ రూ.18,65,704 కోట్లు, తలసరి ఆదాయం రూ.347 లక్షల లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.



52

# ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆధునిక సాంకేతిక వినియోగం

పాలనలో ఆధునిక సాంకేతికను సమర్థంగా వాడటంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ ముందుంటారని ఏడాది పాలనలో మరోసారి రుజువైంది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి 2017లోనే రియల్ టైం గవర్నెన్స్ ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్టీజీఎస్ ను మరింత బలోపేతం చేశారు మన ప్రియతమ ముఖ్యమంత్రి. దీనిద్వారా వాతావరణ హెచ్చరికలు, ముందస్తు పరిశోధన, డ్రోన్, మెషిన్ లెర్నింగ్ వ్యవస్థ, బయోమెటిక్ర విధానాలను సమర్థంగా వాడుతూ మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు.

పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్

పింఛన్ల పంపిణీలో వేలిముద్రల నమోదు కష్టాలకు చెక్

కొత్తగా ఎల్-0 స్కానర్ల ద్వారా వేలిముద్రలు

IVRS, QR కోడ్, ఆధార్ గుర్తింపు

డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఇసుక తవ్వకాల పర్యవేక్షణ



53

# దేవాదాయ శాఖ పాలనలో సంస్కరణలు

కూటమి ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి సంస్కృతి సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు ఆరు వేల దేవాలయాల దీప ధూప నైవేద్యాలకు నిధులు సమకూర్చారు. అర్చకుల వేతనాలను పెంచారు. ప్రజల మత ఆచారాలను గౌరవిస్తూ ఆలయాల పరిరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. హిందూ ఆలయాలలో అన్యమతస్తులకు చోటు లేకుండా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయాల ట్రస్టు బోర్డుల్లో బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించారు.

- దేవాదాయ శాఖకు రూ.1.20 కోట్లు కేటాయింపు
- రాష్ట్రంలో ఆలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి
- వైదిక, ఆగమ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం లేకుండా చర్యలు
- ఆలయాల రక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- దేవదాయ శాఖ చట్ట సవరణ
- అన్ని గుళ్లలో ఐవీఆర్ఎస్ ద్వారా భక్తుల అభిప్రాయాల సేకరణ
- కృష్ణా, గోదావరి సంగమం వద్ద జలహారతుల పునరుద్ధరణ
- బలవంతపు మత మార్పిడుల నిరోధానికి చర్యలు
- దేవాలయాల్లో హిందూ మతం ఆచరించే వాళ్లకే మాత్రమే విధులు
- రూ.50 వేలకుపైగా వార్షికాదాయం ఉన్న ఆలయాల అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు పెంపు
- దేవదాయ శాఖలో 500 ఖాళీల భర్తీకి ప్రణాళిక
- ఆలయాల ఎఫ్‌డీల జోలికెళ్తే కఠిన చర్యలు
- ఒకే రోజు ఆరు పుణ్యక్షేత్రాల దర్శనం - ఏపీ పర్యాటక శాఖ ప్యాకేజి
- రాజమహేంద్రవరంలో ఆధ్యాత్మిక బస్సు యాత్ర



# తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సమర్థ పాలన

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వెంకటేశ్వర క్షేత్రంలో విప్లవాత్మక మార్పులకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానులతోపాటు విదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. తిరుమలలో పచ్చదనాన్ని 80 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. శ్రీవారి ప్రసాదంలో నాణ్యత పెంచేందుకు ఆర్గానిక్ ముడిసరుకులు వాడాలని నిర్ణయించారు. ఏఐ టెక్నాలజీ వినియోగించి భక్తులకు సులభతరంగా సేవలు అందించాలని, వాట్సాప్ లో ఎప్పటికప్పుడు టీటీడీ సేవలను తెలియజేయాలని నిర్ణయించారు. మాడ వీధుల గ్యాలరీ విస్తరణ, అలిపిరి వద్ద బేస్ క్యాంప్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు.

- తిరుమల ప్రక్షాళన. టీటీడీ లడ్డూల నాణ్యత పెంపు
- తిరుమలలో రివర్స్ టెండరింగ్ విధానం రద్దు
- ఆలయాల ఆగమ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో అధికారుల జోక్యం లేకుండా ఉత్తర్వులు
- ఆలయాలకు నెయ్యి సరఫరాపై ఉన్నతస్థాయి కమిటీ
- శ్రీవారి భక్తులకు అడిగినన్ని లడ్డూలు
- 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం
- తిరుమలలో దాతల భవనాలకు ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లు
- ప్రతి రాష్ట్ర రాజధానిలో బాలాజీ ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు
- తితిదేలో ఆధార్ ఆథెంటికేషన్!
- తిరుపతిలో ముంతాజ్ హోటల్ లీజు రద్దు చేసిన ప్రభుత్వం
- తితిదేలో అన్యమతస్థుల బదిలీ ప్రక్రియ ప్రారంభం
- వేసవి సెలవులలో బ్రేక్ దర్శనాలు నిలిపివేత, సామాన్య భక్తులకు ప్రాధాన్యం



55

# ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం & పదవీ విరమణ ప్రయోజనాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయి. దేశంలో ఎక్కడా లేనట్లు ఉపాధ్యాయుల బదిలీ కోసం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చింది. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ఉద్యోగుల సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ మొత్తం రూ.6,200 కోట్లు చెల్లించడం జరిగింది. ఇతర బకాయిలు మరో రూ.వెయ్యి కోట్లు కూడా చెల్లించింది కూటమి ప్రభుత్వం.

- జ్యుడీషియల్ రివ్యూ కమిషన్ రద్దు
- ఉపాధ్యాయుల జీతాల బకాయి చెల్లింపు
- ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించేలా ఏర్పాట్లు
- ఉద్యోగులకు కెరీర్ మార్గదర్శనం & శిక్షణ
- న్యాయాధికారుల పెన్షన్ వయసు - 61 సంవత్సరాలు



56

# ఆరోగ్య సేవల్లో పర్యవేక్షణ & నాణ్యత హామీ

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఆరోగ్యాంధ్రే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.19,264 కోట్లు కేటాయించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమరావతిలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో 200 ఎకరాల్లో మెగా గ్లోబల్ మెడిసిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించాలని నిర్ణయించారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

- ఆసుపత్రుల్లో బెడ్ షీట్లు కూడా నాణ్యత, శుభ్రతతో ఉండేలా ఆదేశాలు
- ప్రభుత్వం తరపున యాప్, ప్రతి రోగి హెల్త్ కార్డు రికార్డు
- క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు
- ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్య శ్రీ) పాత బకాయిలు రూ.1900 కోట్లు చెల్లింపు
- స్థానిక అవసరాలమేరకు మందులు కొనుగోలు చేసుకునేలా ఆసుపత్రులకు అధికారాలు.
- ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ
- వైద్య సేవలపై ఐవీఆర్ ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్
- ఔషధాలు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బకాయి రూ.900 కోట్లు చెల్లింపు
- వైద్య ఆరోగ్య శాఖకు 2025-26 బడ్జెట్ లో రూ.19,264 కోట్లు కేటాయింపులు
- విదేశీ విద్య పథకానికి పేరు మార్పు... అబ్దుల్ కలాం విదేశీ విద్యగా నామకరణం



57

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బలోపేతం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా వేదిక, ప్రజాదర్బార్ లో అందుతున్న వినతులు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆర్టీజీఎస్ ద్వారా ఫిర్యాదులను పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం.

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహణ - సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు.

**WhatsApp & IVRS** ఆధారిత ఫిర్యాదు & స్పందనా యంత్రాంగం

రాష్ట్రంలో **3,500 ఎకరాల** వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్

**ప్రజాదర్బార్ & ప్రజావేదికల** ద్వారా CCS సర్వీసులు

కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న **రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చర్యలు**



సుపరిపాలనలో

# తొలి అడుగు

4.1